25/9/56

GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 237
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... మంగళవారం
25—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

100305

బంగారు గనుల జాతీయీకరణ

బెంగుళూరు, సెప్టెంబర్ 24

బ్రిటిషువారి ఆధీనంలోగల కోలారు బంగారు గనుల్ని జాతీయం చేయడానికి ఉద్దేశించబడిన బిల్లు మైసూరు శాసనసభ ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని ఈవిషయమై భారతప్రభుత్వంతో చర్చలుజరిపి ఢిల్లీనుండి తిరిగివచ్చిన విద్యాశాఖామంత్రి శ్రీ ఎ.జి.రామచంద్రరావు అన్నారు- ఆయావర్గాలమధ్య ఒప్పందం కుదిరినదనీ, నష్టపరిహారం విషయం తరువాత ప్రకటించబడుతుందని ఆయనన్నారు.

సౌదీ అరేబియా పర్యటనకై ప్రధాని శ్రీ నెహ్రూ ప్రయాణం

తాత్కాలిక పరిష్కారం లభించవచ్చు

సూయజ్‌పై భద్రతామండలి చర్చలను గూర్చి డల్లెస్ ఆశాభావం

వాషింగ్టన్, సెప్టెం 24

అమెరికా నౌకా యాజమానులు సూయజ్ కాలువద్వారా ప్రయాణం సాగించవలసిన తమనౌకల కేరులను అమెరికాలో ప్రతిష్ఠంభనకు గురైనిలిచిఉన్న ఈజిప్టు అకౌంట్లకు కలిసేట్లు చెల్లించే అవకాశాలుకల్పించవలసిందిగా కాను,అమెరికా ట్రెజరీ శాఖకు ఆదేశాలిచ్చినట్లు జాన్‌ఫాస్టర్ డల్లెస్ గతరాత్రి ఒక టెలికాస్టు ఇంటర్వ్యూలో తెలియబరిచాడు.

సూయజ్ సమస్యవల్ల వస్తుందనుకున్న యుద్ధ ప్రమాదం పూర్తిగా తొలగిపోయినప్పటికీ, కాలవకు క్షీణమైందని కూడా డల్లెస్ పేర్కొన్నాడు.

ఈఇంటర్వ్యూలో డల్లెస్,యూనో సూయజ్‌చర్చలవల్ల ఈజిప్టుకు అంగీకారయోగ్యమైన తాత్కాలిక పరిష్కారం సాధ్యం కాగలదనే ఆశాభావం వెల్లడించాడు. సాధారణంగా యూనో అంతర్జాతీయ న్యాయాన్ని అనుసరించి వివాదాలను శాంతియుతంగా పరిష్కారంచేస్తుంటుంది. ఇలా అయితే యూనోసమస్య పరిష్కారానికి గురికాకపోతే శాంతికి ప్రమాదం తప్పదుఅని డల్లెస్ అన్నాడు.

సూయజ్ సమస్యకు తాత్కాలిక పరిష్కారం నిమిత్తం ప్రయోగపూర్వకమైన శ్రాతిపదిక ఏర్పరచడానికే "కాను" ఏర్పాటుద్వారా రెండో లండన్ సమావేశం ప్రయత్నించిందనీఇంతకూత్రాన సూయజ్ అంతర్జాతీయీకరణకునుంబంధించి ఈజిప్టుతో ఒడంబడిక జరిగేఅవకాశం లేదనుకోరాదనీ అంగీకార యోగ్యమైన పరిష్కారంలో నౌకల ప్రయాణానికి భంగం రానంతవరకు సూయజ్ కాలువను బాయికాట్ చేసే అభిప్రాయమే లేదనికూడా డల్లెస్ పేర్కొన్నాడు.

గైట్‌స్కెల్, డేవిస్‌ల హర్షం

సూయజ్ సమస్యను యూనోకు నివేదించడానికి బ్రిటన్, ఫ్రాన్స్‌లు చర్యలు తీసుకున్నందుకు ప్రతిపక్ష కార్మికపార్టీనాయకుడు హగ్‌గైట్‌స్కెల్, లిబరల్ పార్టీ నాయకుడు క్లెమెంట్ డేవిస్‌లుతమహర్షాన్ని వెల్లడించారు.

ఇటు బాడకందారులైన రాష్ట్రాలూ, అటు కల్నల్ నాసర్‌లు ఒక పరిష్కారానికిగాను ప్రయత్నిస్తారని ఆశిస్తున్నానని గైట్‌స్కెల్ అన్నాడు. ఈసమస్య భద్రతా సమితికి నివేదించాలని మొదటి లండన్ సమావేశములో పాల్గొన్న 22 రాజ్యాలూ కలిసి యీఅభ్యర్థనచేస్తే బాగుండేది అని లిబరల్ నాయకుడు డేవిస్ అన్నాడు.

న్యాయాధికారుల వంపిణీ

హైద్రాబాద్, సెప్టెం 24

మూడు భాషా ప్రాంతాలకు న్యాయాధికారుల కేటాయింపును హైకోర్టు పూర్తి చేసింది. ఆయా అధికారులందరికీ వారివారి ప్రాంతాల విషయం తెలుపబడింది.

హైకోర్టునుండి ఇరువురు న్యాయాధికారులు ఆంధ్రప్రదేశ్‌కు, మహారాష్ట్రకు ఒకరు, కర్నాటకకు ఒకరు వెడుతారు.

21 మంది సెషన్సు జడ్జీలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. మహారాష్ట్రకు 6 మంది, కర్నాటకకు ఐదుగురిని కేటాయించారు. జిల్లా మేజిస్ట్రేట్లలో 14 గురు ఆంధ్రప్రదేశ్‌కు, ఐదుగురు మహారాష్ట్రకు, ముగ్గురు కర్నాటకకు కేటాయించబడినారు. మునసబ్ మేజిస్ట్రేట్లలో 72 గురు తెలంగాణకు 47 గురు మహారాష్ట్రకు, 21 గురు కర్నాటకకు కేటాయించబడినారు.

పట్టవగలు సాయుధ దోపిడి

హౌరాలో సంఘటన

కలకత్తా, సెప్టెం 24

ముగ్గురు దుండగులు నేడు హౌరాలో పట్టపగలు కొందరు బట్టల మిల్లు పనివారలను అడ్డగించి రివాల్వర్ చూపి రు. 5,000 లతో పరారి అయినారు.

ఈ దుండగులు ఈడబ్బును గొనిపోతున్న కారుకొంబడికడి దానిని బలిమితోనిలిపివేశారు. ఏమి జరిగిందని పనివారలు అడిగేలోగా దుండగులు రివాల్వర్ తీసి ఆడబ్బును అపహరించారు. వీరిని పట్టుకోవడానికి పోలీసులు కలకత్తా, హౌరాలలోని రహస్య ప్రదేశాలన్నిటినీ గాలిస్తున్నారు.

బౌరంగాబాద్‌లో లా కళాశాల

శ్రీఎక్బోటేచే ప్రారంభోత్సవం

బౌరంగాబాద్, సెప్టెంబర్ 24

విద్యాశాఖా మంత్రి శ్రీగోపాలరావు ఎక్బోటేనిన్న బౌరంగాబాదులో లాకళాశాలకు ప్రారంభోత్సవంచేశారు. ఆఉత్సవానికి హోంమంత్రి శ్రీదిగంబరరావు బిందూ అధ్యక్షత వహించారు.

బ్రిటిష్ న్యాయపరిశీలనా విధానం చాలా సక్రమమైనదని మన రాజ్యాంగ నిర్మాతలు కాలవకూ దానినే అవలంబించారనీ, అయితే ఈవిధానాన్ని సరిగా పరిశీలించి కొన్ని మార్పులు చేయవలసిఉన్నదనీ శ్రీఎక్బోటే అన్నారు. అడ్మినిస్ట్రేటివ్‌లను భారతీయ న్యాయకళాశాలలు నిర్లక్ష్యంచేస్తున్నదని ఆయనన్నారు. న్యాయవిద్యా ప్రయోజనాన్ని రూపొందించాలని శ్రీ ఎక్బోటే అన్నారు.

శ్రీబిందూ తన అధ్యక్షోపన్యాసములో ఈకళాశాలను నెలకొల్పిన లీగల్ విద్యాసమితి సభ్యుల్ని అభినందించారు.

హైద్రాబాదులో బోగ్గు గనులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

దేశంలో ప్రాంతీయపరిశోధనాలయాలను, ఒక సమూనా కయీ సంస్థనూ, హయిద్రాబాదులో బొగ్గు గనుల సర్వే కేంద్రాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను యీ నెల 19, 20 తేదీలలో ఇక్కడ సమావేశమైన శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంస్థ పాలకవర్గం ఆమోదించింది. ఈ సమావేశానికి భారత ప్రధాని, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో మౌలానా అబుల్‌కలామ్‌ఆజాద్ శ్రీ టి. జి. కృష్ణమాచారి, సర్దార్‌స్వర్ణ సింగ్, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ కస్తూరిభాయి లాలా భాయి, శ్రీ అనంతరాము శంకర్, లాలా శ్రీ రామ్, డాక్టర్ జె. ఎన్. మెహతా, శ్రీపి. ఎ. సారీవాలా శ్రీ కన్వర్ సేన్, డాక్టర్ విక్రమ్, ఎ. సారాభాయి, ప్రొఫెసర్ పి. మహేశ్వరి ఉన్నారు.

అరబ్ రాజ్యాల అభ్యర్థనలేమిటో గ్రహించడంచాలఅవసరమని వివరణ

శ్రీ వెంకటేశం నిరాహారదీక్ష

ఆశయం నెరవేరితేనే విరమించ గలడట

హైద్రాబాద్, సెప్టెం 24

డిశ్చార్జి చేయబడిన ఆర్-టి-డి కండక్టర్లు, డ్రైవర్లను తిరిగి పనిలో చేర్చుకోవాలని కోరుతూ 9 రోజుల నుండి సెక్రటేరియట్ ముందు నిరాహార దీక్షను నిర్వహిస్తున్న ప్రజాసోషలిస్టు శాసన సభ్యుడు శ్రీ జె. వెంకటేశం వారిని తిరిగి పనిలో చేర్చుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రికి నేడొక మెమోరాండమును పంపించారు. ఈ విషయమై ఒక కమిటీని నియమించాలనికూడ శ్రీ వెంకటేశం కోరాడు.

శ్రీ వెంకటేశం పడుముకొప్పితో బాధపడుతున్నా ఉత్సాహంగానే కనిపించారు. నాడి చాలబలహీనంగా ఉంది కూడా.

సెక్రటేరియట్ ముందు శ్రీ వెంకటేశం దీక్షను నిర్వహిస్తున్న పాకలోనికి ప్రతిరోజూ వందలాది ప్రజలు వస్తున్నారు. శ్రీ ఎం. బుచ్చయ్య, కె. రాజమల్లు (శాసన సభ్యులు) కూడ ముఖ్యమంత్రికి తదితర మంత్రులకు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మెమోరాండంలు సమర్పించారు.

తన ఆశయం నెరవేరేవరకూ దీక్షను విరమించరాదనే పట్టుదలను శ్రీ వెంకటేశం కనబరుచారు.

ఉస్మానియా ఆసుపత్రిలోచేరిక

పోలీసు సర్జన్ డా॥ హనీఉద్దీన్ శ్రీ వెంకటేశంను ఖమ్మంగ ప్రదేశములో ఉంచడం ప్రమాదకరమని సూచించడంవలన పోలీసులు నేటి రాత్రి 10-30 గంటలకు ఆయనను ఉస్మానియాఆసుపత్రికి పంపించారు.

రహస్య ఫైలు అపహరణ

జామీనుపై విదేశాంగ శాఖ ఉద్యోగి భార్య విడుదల

న్యూఢిల్లీ, సెప్టెం 24

భారత ప్రభుత్వ రహస్య ఫైలును దొంగిలించి దానిని ఒక విదేశీ ఏజంటుకు విక్రయించిన నేరంపై అరెస్టు చేయబడిన విదేశాంగ శాఖ గుమస్తా పాడీ లాల్ కపూర్ భార్య శకుంతలను రు 5,000 జామీనుపై నేడు విడుదల చేశారు.

"సూయజ్‌ను భద్రతాసమితికి నివేదించడం మంచిదే"

న్యూఢిల్లీ, సెప్టెం 24

సూయజ్ సమస్యను బ్రిటన్, ఫ్రాన్స్‌దేశాలు భద్రతా సమితికి నివేదించడం మంచిదేనని ఈవేళ సౌదీఅరేబియా పర్యటనకు బయలుదేరుతూభారత ప్రధాని నెహ్రూ పాలం విమానాశ్రయంలో విలేఖరుల గోష్ఠియందు ప్రసంగిస్తూ అభిప్రాయం వెల్లడించారు.

ఇది మంచిదే అని ఎందుకనగా నంటే, యుద్ధసత్వం నుండి యిది దూరమైన అభిప్రాయం కనుక అని నెహ్రూ వివరించారు.

యూనోకు నివేదించినంతమాత్రాన యుద్ధవ్యవహారం పూర్తిగా సమసినట్లే అవుతుందా అన్న ప్రశ్నకు నెహ్రూ "యుద్ధమూ సంభవించదు యూనోలో చర్చకూడా జరగదు" అని వ్యాఖ్యానించారు. అయితే సూయజ్ సమస్య యూనోకు నివేదించబడితే మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు ఆటంకమా అని ఒకరు అడుగగా అలా ఆటంకం ఎందుకు రావాల్సి వస్తుంది అని నెహ్రూ అన్నారు.

భద్రతా సంఘంలో ఇండియాకు స్థానంలేదు. అలాగే చైనాకు బదులు జాతీయ చైనా'కు ప్రాతినిధ్యం ఉంది. మరి సూయజ్ సమస్యను భద్రతా సమితిదర్శ సహకారంగా ఉండగలదా అని ఒకరు అనుమానం వెల్లడించారు- ఆచర్చవల్ల లాభంకలిగితే చర్చ సహకారంగా విషయాలన్నీ గ్రహించి సహేతుకంగా జరిగినట్లు, లేకుంటే లేనట్లు అని నెహ్రూ జవాబిచ్చారు.

ఆయన ఇంకా ఇలా తెలిపారు: "నేను సౌదీఅరేబియా పర్యటన కోసం వేచిఉన్నాను- ఈనాడుఅరబ్ రాజ్యాల అభ్యర్థనలేమిటో మనం గ్రహించడం చాలాఅవసరం- ఇతర దేశాలకు నా పర్యటన సందర్భంగా నా అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే యీమారు అనుభూతులు మరో తీరున ఉంటాయని అనుకుంటున్నాను.

అయితే మీరు మొట్టమొదటిసారిగా ఒక రాజుగారికి అతిథిగాపోతున్నారన్నమాట అని ఒక విలేఖరి అనగా నెహ్రూ చిరునవ్వి తిరుగుచున్నారు.

మరో ప్రశ్నకోయన జవాబిస్తూ సౌదీఅరేబియాకు, ఇండియాకుమధ్య చర్చించవలసిన ప్రత్యేకాంశాలేమీ లేవని సాధారణాంశాలపైననేచర్చలు జరుపుకొనవీ అన్నారు- మీరు నాసిరును రియాద్‌లో కలుస్తారా అన్న ప్రశ్నకునెహ్రూ ఆయన కార్యక్రమ మేమిటో నాకు తెలియదన్నారు.

పండిత పంత్, టి-టి- కృష్ణమాచారి, డా॥ కేస్కార్, మహావీర్ త్యాగి, పండిత రవిశంకరశుక్లా, తదితర ప్రముఖులు రాయబారోద్యోగులు ప్రధాని నెహ్రూకు వీడ్కోలు నిచ్చారు.

నెహ్రూ ప్రయాణానికి ఉద్దేశించిన ప్రత్యేక విమానం 'రాజహంస' జాతీయపతాకం ఎగురుతుండగా ఉదయం 8-30లకు పాలంనుండి బయలుదేరింది. ప్రధానితోపాటు విదేశాంగ మంత్రి డా॥ నయ్యద్ మహమూద్, విదేశాంగశాఖ కార్యదర్శి ఎన్.దత్, పార్లమెంటుసభ్యులు పౌత్ అన్సారీ, రఘురామయ్య, బి.సి- ఘోష్‌లు కూడా వెళ్ళారు.

జామ్నగర్‌లో ప్రధాని

జామ్నగర్, సెప్టెం 24: సౌదీ అరేబియాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం ప్రత్యేక విమానంలో ఢిల్లీనుండి బయలు దేరిన ప్రధాని నెహ్రూ నేటిఉదయం 10-50 గంటలకు యిక్కడికి చేరారు. సౌరాష్ట్ర రాజప్రముఖు జాంసాహెబ్, ముఖ్యమంత్రి శ్రీ రసిక్‌లాల్ పరిఖ్ ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు. ఇక్కడున్న గంటలోనూ ప్రధాని ఆయన బృందం భోజనం చేశారు.

కైరోకు నాసర్ తిరిగిరాక

రియాద్‌నుండి ప్రత్యేక సౌదీ అరేబియా విమానంలో ప్రెసిడెంట్ నాసర్ నేటి మధ్యాహ్నం కైరోకు చేరినట్లు మధ్యప్రాచ్య వార్తా సంస్థ పేర్కొన్నది- ఆయనతెంట అనర్ సాదత్, అలీ సబ్రీ ఉన్నారు.

సూయజ్ కాలువ సమస్యను ఐక్యరాజ్యసమితి ముందుకు తెస్తున్న దృష్ట్యా యీ విషయమై తలెత్తిన పరిణామాల దృష్ట్యా సౌదీఅరేబియాలోని పర్యటనను తగ్గించుకొని నాసర్ కైరోకు వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది. ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ మహ్మద్ ఫౌజీ రేపు బయలుదేరి న్యూయార్క్‌కు వెళ్ళి భద్రతా సమితి సమావేశంలో పాల్గొంటున్నారు. ఆయనతెంట అలీసబ్రీకూడ ఉంటారు.

అరబ్ రాజ్యత్రయం మధ్య అంగీకారం

వారు చర్చించిన అన్ని అంశాలపై కుదిరినదట

రియాద్, సెప్టెం 24

గత రెండు రోజులుగా యిక్కడ సమావేశమౌతున్న ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్, సౌదీ అరేబియారాజు, సిరియా ప్రెసిడెంటు తాము చర్చించిన సమస్యలపై పూర్తి అంగీకారానికి వచ్చారని మధ్యప్రాచ్యవార్తాసంస్థపేర్కొన్నది.సూయజ్ కాలువ సమస్యపై ఈజిప్టును ఎట్టినిబంధనలూ లేకుండా సౌదీ అరేబియా, సిరియాలు సమర్థించినట్లు ఆ సంయుక్తప్రకటనలో పేర్కొనబడింది.

నేటి మధ్యాహ్నం రాత్రపసారి వారు సమావేశమైనారు. ఈ సమావేశానంతరం వారొక పత్రికా ప్రకటనలో అరబ్ దేశాలకు సంబంధించిన సమస్యలన్నిటినీ ముఖ్యంగా సూయజ్ సమస్య, అరబ్ సరిహద్దులపై ఇజ్రాయిల్ దాడి మున్నగు వాటిని తాము చర్చించినట్లు పేర్కొన్నారు.

దూరప్రాచ్యానికి రాధాకృష్ణన్

23 రోజుల పర్యటనకై నేడే ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెం 24

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇండోనేషియా, జపాన్, చైనాలలో 23 రోజులపాటు పర్యటించేనిమిత్తంరేపు బయలుదేరి వెడుతున్నారు- ఆయన ఇండోనేషియాలో 5 రోజులు, జపాన్‌లో 8 రోజులు, చైనాలో 10 రోజులు ఉంటారు.

లాయిడ్‌తో మీనన్ చర్చలు

బ్రిటిష్ వైఖరిని మార్చప్రయత్నాలు

లండన్, సెప్టెంబరు 24

నిన్న లండన్ చేరిన భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ భద్రతా సమితి సమావేశం, సర్ అంథోనీ ఈడెన్ స్వారిక్ ప్రయాణానికు ముందే సూయజ్ సమస్యపై బ్రిటిష్ [illegible] నికి తనస్థానిని [illegible] శ్రీ మీనన్ బ్రి[illegible] మంత్రి సెల్విన్ లాయిడ్‌తో మిమిషాలసేపు చర్చించారు, అతనితో ఆయన లండన్‌లోని భారత హైకమీషనర్ శ్రీ మతి విజయలక్ష్మి పండిట్‌ను కలుసుకొన్నారు. రేపు ఆయన ప్రధాని సర్ అంథోనీఈడెన్‌ను తిరిగి సెల్విన్ లాయిడ్‌ను కలుస్తారు.

కైరోలో చాలసార్లు ప్రెసిడెంట్ నాసర్‌ను కలసిన శ్రీ మీనన్ ఈసమస్యకు పరిష్కారం సాధించగలమేనని భావిస్తున్నట్లు తెలుస్తున్నది-

సూయజ్ కాలువ నిర్వహణాధికారం ఈజిప్టుచేతిలోనే ఉండాలని ఈజిప్టు కాన్సెస్షన్‌కు సహకరిస్తూ సలహా సంఘంగాఉండగోరితే కాలువ వినియోగదార్ల సంఘానికి కూడ తనస్థానం ఉంటాలనీ ఇండియా భావిస్తున్నట్లు తెలుస్తున్నది-

కాలువఅభివృద్ధి, వివిధ దేశాల మధ్య విదక్షణ చూపుడక పోవడం మున్నగు అంశాలపై ఈజిప్టు హామీలు యివ్వాలని కూడ భావించబడుతున్నది-

రాజ్యాంగ సవరణ బిల్లు

మద్రాసుశాసనసభ ఆమోదం

మద్రాసు, సెప్టెంబర్ 24

పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగ (9 వ సవరణ) బిల్లును ఆమోదించే తీర్మానాన్ని మద్రాసు శాసనసభ నేడు ఆమోదించినది.

రాష్ట్రాల పునర్నిర్మాణం, పార్టు ఎ బి.సి. రాష్ట్రాలమధ్య వ్యత్యాసం రద్దుసందర్భంగా ఈసవరణ అవసరమైనది.

భద్రతా సమితి సమావేశం

న్యూయార్క్, సెప్టెం 24

ఫ్రాన్సు, బ్రిటన్‌ల అభ్యర్థనపై బుధవారంనాడు సూయజ్ సమస్య పరిశీలనకు ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘం సమావేశ మౌతున్నది.

మహాగుజరాత్ సాధనకై విద్యార్థుల దీక్ష

గుజరాత్-సౌరాష్ట్ర,కచ్ విద్యార్థి ప్రతినిధుల సమావేశ నిర్ణయం

అహమదాబాద్, సెప్టెంబర్ 24

మహాగుజరాత్ ఉద్యమానికి తమ హృదయపూర్వక సహకారముల ఇచ్చుట క్రొత్తగా ఏర్పరచబడిన మహాగుజరాత్ పరిషత్తు నాయకత్వంలో పనిచేయుటకు గుజరాత్ విద్యార్థులు నిర్ణయించుకొన్నారు.

నిన్న నాడెడ్‌లో జరిగిన విద్యార్థుల సభలో ఈనిర్ణయం తీసుకొనబడినది ఈసభకు పురుషోత్తమ్‌దాస్ పటేల్ ఎం.ఎల్.ఎ.అధ్యక్షతవహించారు. ఇతను జనతాపరిషత్తు నాయకుడు.

గుజరాత్ సౌష్ట్ర కచ్‌లోనిమన్న విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈసమావేశానికి హాజరయినారు. మహాగుజరాత్ విద్యార్థి సమితి శాంతియుత నియమావళి ఈఆశయ సాధనకై రచింపబడినది. ప్రజా స్వామ్యపద్ధతుల ద్వారా విభిన్నరాజకీయ పార్టీల ప్రభావానికి లోనుకాక ఈఆశయ సాధనకు పూనుకోవాలని నిర్ణయింపబడినది.

ప్రత్యేక రాష్ట్ర మహాజనాంభను నిరాకరించి గుజరాత్‌కు చాలా అన్యాయం చేయబడినదని, ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకంగా గుజరాతీయులు అల్లరి దేనినప్పుడు పోలీసులు జరిపిన దౌర్జన్యాలను విచారణ చేయాలని, ఒక తీర్మానంద్వారా కోరబడినది. విద్యార్థినాయకుడు హరిహర్ ఖంభోట్టా ఈ సమావేశములో పాల్గొంటూ గుజరాత్ రాష్ట్రాంధ్ర మరియు ఉద్యమం రాజకీయాలతో సంబంధం లేదని రాజకీయ పార్టీలకు ఆతీతంగా తమ ఐక్యతకు భంగం రాకుండానే విద్యార్థుల ఈఉద్యమాన్ని నడపాలనివివరించారు

తల్లీకొడుకుల దారుణ హత్య

ఉస్మానాబాద్ జిల్లాలోని సంఘటన

హైద్రాబాద్, సెప్టెంబర్ 24

ఉస్మానాబాద్ జిల్లా ఉమెర్గా తాలూకా కాటగ్రామంలో ఆ సూయాబాయి(45) అనే వృద్ధస్త్రీ, ఆమె 21 ఏండ్ల కుమారుని ఎవరో దారుణంగా కొట్టి హత్యచేశారు.

భూమితగాయిదాల సందర్భంగా ఈహత్యలు జరిగినట్లు తెలుస్తున్నది. నలుగురు వ్యక్తులు వారి యింటిలో ప్రవేశించి లాఠీలతో కొట్టి తల్లీకొడుకులను హత్యచేసినట్లు తెలుపబడుతున్నది.

బెంగాల్, బీహార్‌లలో వరదల బీభత్సం

మాల్దా జిల్లాలో అనేక గ్రామాల ముంపు: బీహార్‌లో వరదలకు ఐదుగురి మృతి

కలకత్తా, సెప్టెంబర్ 24

ఉత్తర బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో గంగానది వరదలకు 600 చదరపు మైళ్ళ భూభాగం జలమయమైనట్లు యిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

కలియాచాక్,సుజిక్‌చాక్,రోటక్ పోలీసుస్టేషన్లుపూర్తిగాను హరిశ్చంద్రపూర్ పోలీసు స్టేషన్ కొంతవరకూ ఈవరదలకు మునిగిపోయినట్లు తెలుస్తున్నది. ఈప్రాంతాలలో పంటలు ధ్వంసమైనవి, కొన్నియిండ్లు కూడా కూలిపోయినవి.

జిల్లాలో తగినన్నిగా ఆహారగింజలు నిల్వఉన్నందునవరదలవలనియ్యపు కొరత ఏర్పడే ప్రమాదం లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

బీహార్‌లో వరదలు

పాట్నా, సెప్టెంబర్ 24: పూర్ణియా జిల్లాలోని వరదలు తగ్గుతున్నవి. దర్భాంగ, ముజఫర్‌పూర్ జిల్లాలలో వరదల ప్రమాదం తీవ్రతగ్గిపోతున్నది.

అయితేపూసావద్దట్టతెగి బన్వార్, సారి, పైద్‌పూర్ తదితర గ్రామాలు మునిగి పోయినవి.

సమస్తిపూర్, ముజఫర్‌పూర్‌ల మధ్య రైల్వేలైనుకు గండిపడి గత రాత్రి రాకపోకలు నిలిచిపోయినవి. నేటి ఉదయం తిరిగి రాకపోకలు ప్రారంభమైనవి.

ముజఫర్‌పూర్, చాంపరాన్ జిల్లాలలో వరదల ఫలితంగా ఐదుగురు చనిపోయారని తెలుస్తున్నది.

మినాపూర్‌వద్ద ఒక బోటు మునిగిపోయి అందున్న ముగ్గురుస్త్రీలు చనిపోయారు.

రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయంచేసే చర్యలకు పూనుకొంటున్నది

మాజీనగరపోలీసు కమిషనర్ మరణం

హైద్రాబాద్, సెప్టెంబర్ 24

మాజీహైద్రాబాద్ నగరపోలీసు కమిషనర్ శ్రీసుందరం పిళ్ళై గుండె ఆగిపోయి నేడు హైద్రాబాదులో చనిపోయారు. ఈసమాచారం చేరగానే నగరపోలీసు కమిషనర్ కార్యాలయ ఉద్యోగులు ఒక సంతాప తీర్మానం చేశారు; కార్యాలయం మూసివేయబడింది.

మ్యూజియంల అభివృద్ధి

కేంద్ర సలహా సంస్థ నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

భారత దేశంలోని మ్యూజియంల అభివృద్ధికీ, మున్నిర్వాహణకీ, దేశంలోని వివిధ ప్రాంతాలలోగల మ్యూజియంల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికీ భారత ప్రభుత్వము మ్యూజియంల కేంద్ర సలహా సంస్థను నెలకొల్పింది. కాశీలోని భారత కళా భవనం క్యూరేటరు శ్రీ రామ్ కృష్ణదాసా ఆ సంస్థకు అధ్యక్షులు.

కేంద్ర సలహా సంస్థలో యీ క్రింది సభ్యులుంటారు:-

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు:- సయ్యద్ అస్ఫాక్ హుస్సేన్, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, శ్రీ కాన్లా జి. ఖండల్‌వాలా, పూనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసరు ఎ. ఎస్. శేకర్, కాశీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసరు వి. యస్. అగర్‌వాలా, అలహాబాదు మునిసిపల్ మ్యూజియం క్యూరేటరు డాక్టర్. యస్. సి. కాలా.

ఎక్సు అఫీషియో సభ్యులు:- భారత ప్రభుత్వ పురావస్తు శాఖ డైరెక్టరు జనరలు డాక్టర్. ఎ. ఘోష్, న్యూఢిల్లీ నేషనల్ మ్యూజియం డైరెక్టరు, న్యూఢిల్లీలోని నేషనల్ గాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్టు క్యూరేటరు శ్రీ కుంకీల్ చే, లలిత కళా అకాడమీ అధ్యక్షుడు.

కలకత్తాలోని ఇండియన్ మ్యూజియం ప్రతినిధులు:- మనుష్య వర్ణన శాస్త్ర శాఖ డైరెక్టరు, విక్టోరియా మెమోరియల్ హాల్ క్యూరేటరు డాక్టరు. డి. సి. గుంగులా.

బొంబాయి ప్రిన్స్ ఆఫ్ వేల్సు మ్యూజియం ప్రతినిధి- డాక్టర్ సోలీచంద్ర డైరెక్టరు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు:- శ్రీ పి. డి. చౌదరీ, (అస్సాం,) శ్రీ బిహార్ బిహారీనాథ్, భువనేశ్వర్, శ్రీ వి. యస్. నూరి, (సిమ్లా) డాక్టర్ ఎ అయ్యప్ప [illegible] ప్రభుత్వ [illegible] డాక్టర్ [illegible] (బరోడా), [illegible] ప్రభు [illegible] (నాగపూర్,) [illegible] సాగర్ (లక్నో,) [illegible] మహమ్మద్ అహమ్మద్ (హైదరాబాదు), శ్రీ కె. మాణిక్యం (మైసూరు), డాక్టర్ ఆర్. శేషన్ నాయర్ (త్రివేంద్రం), డాక్టర్ హెచ్. వి. త్రివేది (మధ్యభారత్), డాక్టర్ గండాసింగ్ (పాటియాలా), డాక్టర్ సత్య ప్రకాశ్ (జైపూర్), శ్రీ అజీజ్ అలీ (ఢిల్లీ), శ్రీ యు. సి. భట్టాచార్య (అజ్మీరు), శ్రీ యస్. కె. దీక్షిత్ (రేవా), శ్రీ హెచ్. డి. సాలక్ (కచ్).

భంగు, గంజాయిల నిషేధం

శ్రీ ఎ. కె. రాయ్ ప్రసంగం

సిమ్లా, సెప్టెంబరు 24

నల్లమందును నిషేధించినట్లు భంగు, గంజాయిలనుకూడా నిషేధించాలనీ, యీవిషయమై 1949లో మత్తు పదార్థాలను గురించి చర్చించిన అఖిల భారత సమావేశం తీర్మానాలనూ, ప్రణాళికా సమితి నియమించిన మద్య నిషేధ దర్యాప్తుసంఘం సిఫారసులనూ పాటించాలనీ ఇక్కడ మత్తు పదార్థ వ్యవహారాలనుగురించి జరుగుతూన్న అఖిల భారత సమావేశాన్ని ప్రారంభిస్తూ భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కె. రాయ్ పేర్కొన్నాడు.

నల్లమందు, భంగు, గంజాయిల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఇకపైన ఆదాయం ఏమీ రాకపోయినా, ప్రజారోగ్య సంరక్షణనిమిత్తం యీ మత్తు పదార్థాలను దొంగతనంగా రవాణాచేసి ప్రజలు ఉపయోగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి ఉందని కూడా ఆయన అన్నారు.

ప్రదేశ్ భారత సేవక్ సమాజ్

ప్రచారకమిటీ ప్రధాన సమావేశం 25వ తేదీ సాయింత్రం ఎం. ఎల్-బి. క్వార్టర్సులోని సమాజ కార్యాలయంలో జరుగుతుంది.

దుర్ముఖి సం॥ భాద్రపద బు॥ పంచమి ఉ॥ 8-30 కృత్తి ఉ॥ 10-43 రా వ 2-23 సెం. 3-57 వ.

సూర్యుడు మార్గదర్శి

సూర్యుడుచేయు మహాకార్యమునకు ఆ యనకు నన్మాన పత్రము నిత్తుమా? 'నాకు సహజమైన పనిని నేను చేస్తున్నాను. నా స్వభావము వెలుగునిచ్చుట' అని సూర్యుడనును. అట్లే సాత్వికభావం మనిషికి సహజం కావలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3286
1956 సెప్టెంబర్ 25
మంగళవారము

పల్లెటూళ్లలో వైద్యులు

ప్రతి పల్లెటూరికి మూడు ముఖ్య సౌకర్యాలుతప్పక ఉండవలెనని సుమతిశతకకారుడు చెప్పినాడు. మొదటి సౌకర్యము అప్పిచ్చువాడు; రెండవ సౌకర్యము వైద్యుడు; మూడవ సౌకర్యము యెప్పుడు ఎడతెగక ప్రవహించు యేరు. ఈ మూడు సౌకర్యాలు లేకపోయిన గ్రామము నివాసయోగ్యము కాదు. గాని యథార్థముగా ఈనాడు మన దేశంలో యీ మూడు సౌకర్యాలు లోపించిన గ్రామాలే అధికముగా కనపడుచున్నవి. ముఖ్యముగా వైద్యుడులేనిపల్లెటూళ్ళు మన దేశములో, విశేషించి హైద్రాబాద్‌లో అసంఖ్యాకముగా కలవు.

వైద్యుడు లేకపోయినందువలన ప్రాణనష్టాలకు గురికావలసిన దుస్థితి పల్లెటూళ్ళలో విశేషముగా కన్పట్టుచున్నది. కొన్ని పల్లెటూళ్ళలో దేశీయ వైద్యము చేయువారు కొందరు కనుపించుచున్నారు. వీరికి సరియైన శిక్షణ ఉండదు. అనేక సందర్భాలలో అక్షరాస్యులు కూడ కానివారు వైద్యవృత్తిని అవలంబించి గ్రామ ప్రాంతాలలో స్వేచ్ఛావిహారముచేయుట కనుపించుచున్నది. దేశీయ వైద్య పద్ధతినే కాక ఆంగ్ల వైద్యపద్ధతినికూడ ఈ శిక్షణలేని వైద్యులు అవలంబించి ఇంజక్షన్‌లు మొదలైన విచ్చుట జరుగుచున్నది. ఇందువలన జరుగు అపకారమును గూర్చి వేరుగా వివరించవలసిన అవసరములేదు. శిక్షణలేక, విజ్ఞానము లేక గ్రుడ్డియెద్దు చేనిలో బడిన రీతిగా, చికిత్సచేయు ఈ వైద్యుల దండయాత్ర ప్రజలకు వైకుంఠ యాత్రను మాత్రమే సుగమము గావించుచున్నది. వీరివలన ఉపకారమునకు బదులుగా అపకారమే యెక్కువగా జరుగుచున్నది. ప్రసూతికి సౌకర్యము లేనందువల్ల జరుగుచున్న బాలింత మరణాలు, సరియైన చికిత్స దొరకనందువలన జరుగుచున్న శిశు మరణాలు, వివిధ రోగాలకు గురియై, పట్టణాలకు వెళ్ళలేక, ఇహ లోకమునే నరకబాధను అనుభవించుటవల్ల జరుగుచున్నమరణాలు, మన దేశములోని పల్లెటూళ్ళలో ప్రతి దినము కనపడు దృశ్యాలు.

కేవలం ప్రభుత్వ కృషివల్లనే స్థాపితమగు వైద్యశాలల వలన ఈ పరిస్థితి తొలగిపోవలెనన్నచో, అందుకు చాలకాలము అవసరమైయున్నది. ప్రభుత్వము ఈవిషయమై ఒక నిర్ణీత కార్యక్రమముతోపురోగమించి ప్రజలకు అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించవలసియున్నది. అందుకు లోడుగా శిక్షితులైన వైద్యులు అధిక సంఖ్యలో పల్లెటూళ్ళయందు నివాసముఏర్పరచుకొని వృత్తిని కొనసాగించినచో ప్రజలకు తత్క్షణమే కావలసిన సౌకర్యము లభింపగలదు. వైద్య విద్యలో సుశిక్షితులైన యువకులు పల్లెటూళ్లలో నివసించుటకు ఇష్టపడుట లేదు. ఇదికూడ పల్లెటూళ్ళలో వైద్య సౌకర్యాలు లోపించుటకు ఒకముఖ్య కారణముగా నున్నది. యువకులైన పట్టభద్రులు గ్రామ ప్రాంతాల వైపు తమ దృష్టిని ప్రసరింపజేయుట అవసరము.

ఈ సత్యమును గమనించి బొరంగాబాద్‌లోజరిగిన అఖిల హైద్రాబాద్ వైద్య మహాసభలో ఆ సమావేశమునకు అధ్యక్షత వహించిన మహాశయులు తమ ప్రసంగమున "వైద్యులు పట్టణాలు మరియు నగరాలను మాత్రమే ఆశ్రయించక గ్రామీణ ప్రాంతాలలోనికి చొచ్చుకొనిపోయి అక్కడ నివసించు అధికసంఖ్యాక ప్రజానీకానికి కూడ వైద్య సదుపాయాలులభించునట్లుచేయవలెను' అని ఉద్ఘాటించిరి. ఈ ఉద్ఘాటన చాల ముఖ్యమైనది; మరియు మిక్కిలి అవసరమైనది. మన వైద్య విద్యా విశారదులు పల్లెటూళ్ళకు అందుబాటులోనుండునట్లుగా తమ వసతిని కల్పించుకొని, వృత్తిని కొనసాగించుట యీనాడు మిక్కిలి అవసరమైయున్నది.

జీవిత భీమా వేతన ఫీల్డు వర్కర్ల

సహాయ నిరాకరణోద్యమం

బొంబాయి, సెప్టెంబరు 24

సూతనంగా ప్రభుత్వం కైవసం చేసుకున్న 'జీవిత భీమా కార్పొరేషన్'లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పనిచేస్తున్న జీవిత భీమా ఫీల్డు కార్మికులు ఒక్కటైపైన ఉండి ప్రభుత్వం తాము వాంఛించిన అభీష్టాలు సిద్ధించని యెడల 'సహాయ నిరాకరణ' చేయాలని అఖిల భారత భీమా వేతన ఫీల్డు కార్మికసంఘం నేడిక్కడ ఒక సమావేశంలో అభ్యర్థించింది.

వివిధ ప్రాంతాలనుండి వేతన ఫీల్డు కార్మిక ప్రతినిధులు మూడు రోజులపాటు ఇక్కడ సమావేశమై తమ అభీష్టములను ఒక మెమోరాండం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వంతో 'సహాయ నిరాకరణ' చేయడానికి అక్టోబరు 5 వ తేదీన నాగపూరులో సమావేశమై నపుడు సంకల్పించ బడుతుందట.

ఒకవేళ వేతనఫీల్డు కార్మికులవేతనాల్లో తగ్గింపు జరిగిన యెడల సెప్టెంబర్ నెల వేతనాలను 'ఆక్షేపణ'తో గ్రహించి అక్టోబర్ మాసంలో ఒక మెమోరాండం ద్వారా ఆ మొత్తపు వేతనాలను తీసికొని తదనంతరం 'సహాయనిరాకరణ' చేయవలయునని ఒక ప్రతిపాదన చేయబడింది- నాగపూర్‌లో అక్టోబర్ 5,6 తేదీలలో వేతనఫీల్డు వర్కర్ల ప్రతినిధి సమావేశం మరొకసారి జరిపించి అప్పటి కార్యాచరణ విధానాన్ని పైతేదీల్లో నిర్ణయించబడుతుందని సమావేశంలో ప్రకటించబడింది.

అబ్కారీ కాంట్రాక్టర్లు చెల్లించేధర్వాతు

ప్రభుత్వం నగర కాంట్రాక్టరవర్గ పక్షపాతాన్నివహిస్తున్నదని విమర్శ

హైద్రాబాద్, సెప్టెం 24

హైద్రాబాదు జిల్లాలు అబ్కారీ కాంట్రాక్టర్లకు గడచిన రెండునంవత్సరాలనుండి ఒక నెల ధర్వాతుమాత్రమే తీసుకొంటున్నారు కాని జిల్లాలలోని కాంట్రాక్టర్లనుంచి రెండునెలల ధర్వాత్ తీసుకొనబడుతున్నది. నగరముల కాంట్రాక్టర్లకు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని ఇవ్వడం జిల్లాలవారికి ఇవ్వకపోవడం కారణమేమని ఒక పత్రికాప్రకటనలో ఎం. బుచ్చయ్య ఎం. ఎల్. ఏ. ప్రశ్నిస్తున్నారు-

వీరిప్రకటనలో ఇంకా ఇలా కలదు:-

1956 అక్టోబర్ నుండి ప్రారంభమయ్యే సంవత్సరానికికూడా జంటనగరాల అబ్కారీ కాంట్రాక్టర్లకు ఏదోసౌకర్యం ఇవ్వబడినదని తెలుస్తున్నది. ఇతర కాంట్రాక్టర్లుకూడా అధికారులను ఇట్టిసౌకర్యం ఇవ్వాలనికోరినా అంగీకరించబడుట లేదు. ఈ వృత్తిలోగల కొంతమందికి ఇట్టి పక్షపాతాన్నిచూపి మిగతావారిని నిర్లక్ష్యంచేయడం ప్రభుత్వానికి భావ్యంకాదు. అందువల్ల రాష్ట్రీ అన్ని ప్రాంతాలకు ఇట్టిసౌకర్యములనే విస్తరింపచేయాలని నేను కోరుతున్నాను.

రాజపుతాన విద్యార్థి యువజనోత్సవాలు

కేంద్ర ఆహారమంత్రిచే ప్రారంభోత్సవం

జైపూర్, సెప్టెం 24

ఉదైపూర్‌లో రాజపుతాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యం కళాశాలల సాప్తాహిక యువజనోత్సవాన్ని ప్రారంభిస్తూ కేంద్ర ఆహారమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ జాతీయ భాషాన్ని బిక్కతను ప్రజలలో పెంపొందించవలసిన అవశ్యకత నేడు అధికంగా కలదని వక్కాణించారు.

ఈ ఆశయాన్ని సాధించుటకై విద్యార్థులు సంకుచితమైన మతపాక్షిక ప్రాంతీయభాషా విభేదాలు విస్మరించవలయుటకు పూనుకోవాలని విశాలదృక్పథాన్ని అలవరచుకోవాలని శ్రీ జైన్ అన్నారు. ప్రచండం శీఘ్రగతిని మార్పులు చెందుతున్నది ఈమార్పుల అవగతంచేసుకొనవలసిన అవశ్యకత విద్యార్థులకు కలదని నుడ్డెదులా ఈ అణుయుగంలో ఒకరి నొకరు అనుకరిస్తూపోవడం తగదని అన్నారు.

ఈ యువజనోత్సవాలకు రాష్ట్రీయ వివిధకళాశాలలనుండి సందలాది విద్యార్థులు హాజరయినారు. ఈ ఏడురోజుల కార్యక్రమాలలో శాస్త్రీయసంగీతం నృత్యం, జానపదసంగీతం నాటికలు, చిత్రకళాప్రదర్శన, శిల్పముల ప్రదర్శన, ఫొటోగ్రఫీ మున్నగునవి కలవు.

విద్యార్థులు ఇట్టిఉత్సవాల అన్నడక్కుదు జరుపుకొంటూఉండాలని స్నేహాన్ని ఉత్తమగుణాలను ఐక్యతాభావాన్ని పెంపొందించుటకు ఇవి తోడ్పడగలవని కేంద్ర ఆహారమంత్రి తమప్రసంగంలో అభిప్రాయపడినారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా తమప్రసంగంలో రాబోవు పంచవర్షప్రణాళికా కాలమందు ఈరాష్ట్రంలో వృత్తి విద్యా వ్యాప్తి ఎంతవరకు జరిగినదో వివరించారు. వైద్యం, సివిల్ ఇంజనీరింగ్ పశువైద్యం, వ్యవసాయానికి సంబంధించిన కళాశాలలు రాజస్థాన్‌లో స్థాపించ బడగలవని అన్నారు- రాష్ట్రీ పునరావాసమంత్రి అమృతలాల్ వైద్య రాజపుతాన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు జి. సి. భటర్జీ ఈయువజనోత్సవాలకు హాజరయినారు.

ఆంధ్రలో భూదానప్రగతి

హైద్రాబాద్, సెప్టెం 24

భూదానసమితివారు అందచేసిన సమాచారాన్నిబట్టి ఆంధ్రరాష్ట్రంలో భూదానంగా 75 వేల ఎకరాలు సేకరించబడినట్లు తెలుస్తున్నది. గ్రామదానంగా 59 గ్రామములు లభించాయి. కాని ఆంధ్రరాష్ట్రంలో సేకరించబడవలసిన భూదానం టార్గెట్ లక్షఎకరాలు.

హైద్రాబాద్ రాష్ట్రంలోని స్థానభ్రష్టులు

స్థితిగతుల గూర్చి ఆసన్‌దాస్ వివరణ

హైద్రాబాద్, సెప్టెం 24

నిఖిల కాంగ్రెస్ కార్యకర్తల సమితి ప్రధాన కార్యదర్శి ఆసన్‌దాస్ ఇక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ దాదాపు 8 వేల మంది స్థానభ్రష్టులు హైద్రాబాద్ రాష్ట్రములో ప్రస్తుతం ఉన్నారని ఇక్కడ వీరికి ఇండ్లు ఇచ్చుట ఇతర సౌకర్యాలు కలిగించుటకు ఎట్టి ఏర్పాట్లు లేవని వీరి సమస్యల పరిశీలనకు పరిష్కారానికి అధికారులు అనధికారులు ఎం. ఎల్. ఎ. లు ఇతరులతో కూడుకొన్న ఒక కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇక్కడి స్థానభ్రష్టుల సమస్యల పరిశీలించుకై వచ్చిన వీరు తమ సమితి ఆశయాలు ఆదర్శాలు ఏమిటో తెలిపారు. ప్రభుత్వానికి స్థానభ్రష్టుల ఇబ్బందుల తెలిపి సహాయాన్ని పొందుట తమ సమితి ప్రధాన ఉద్దేశమని ఇది ఎ. ఐ. సి. సి. కి అనుబంధసంస్థఅని అన్నారు. పునరావాస మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారిని కలిసి ఇక్కడి స్థానభ్రష్టుల సమస్యల చర్చించామని, కేంద్రంనుండి రాష్ట్రప్రభుత్వం ఈ ఏడు పొందిన రు. 30 వేల నుండి తలా 200 రూపాయలు స్థానభ్రష్టులకు అప్పుగా ఇవ్వబడగలదని ఆసన్‌దాస్ వివరించారు. రాష్ట్రప్రభుత్వం ఇక్కడి స్థానభ్రష్టులకు ఇచ్చే విద్యా విషయక గ్రాంట్లు సరిపోవుట లేదని ఇండియాకై కేంద్రం నుండి ఎక్కువ మొత్తం మంజూరు చేయాల కోరవలెనని ఇక స్థానభ్రష్టులకు ఇవ్వబడిన భూములు లాంచివి కానని అన్నారు.

62వ కాంగ్రెస్ మహాసభ

ప్రయత్నాలు ప్రారంభం

ఇందోర్, సెప్టెం 24

ఇందోర్‌లో 1957 జనవరి మొదటి వారంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ 62వ మహాసభ నిమిత్తం మధ్యభారత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కన్యయ్యలాల్ ఖాడీలాల్ 17ఉపసంఘాలను నియమిస్తూ గతరాత్రి ప్రకటించారు-

పబ్లిసిటీ ఉపసంఘంలో యీదినుండి వారున్నారు.

పురుషోత్తమ విజయ ('ఇందోర్ సమాచార్' సంపాదకుడు), రాహుల్ బర్పూటే ('నయీదునియా' ఎడిటర్), శాహూర్ శివప్రకాశ్‌సింగ్ ('నవప్రభాత్' సంపాదకుడు), ఈశ్వర చంద్రజైన్ ('జాగరణ్' ఎడిటర్), నిర్మల చంద్ర బంజారియా, సి-బి-నాయర్ (పి-టి-ఐ), ఎం- వి- అప్టే (యు-పి-ఐ), మధుసూదన్ ఉపాసని (ఇండియన్ ఎక్స్‌ప్రెస్), ఎ- కైక, మిస్. రఫా.

అరబ్ అగ్ర రాజ్య త్రయ చర్చలు

రియాద్, సెప్టెం 24

ముగ్గురు అరబ్ ప్రముఖులు సౌదీ రాజు, ప్రెసిడెంట్ నాసర్, సిరియా అధ్యక్షుడు అలీఖ్వాట్లీలు నిన్న 10-30లకు తమ చర్చలను ప్రారంభించారు.

అరబ్ రాజ్యాలకు సంబంధించిన అనేక సమస్యలపై వారు చర్చలు పరిపారు.

నిన్న డామ్మాలో ప్రారంభమైన యీచర్చలు నేడు రియాద్‌లో కూడా కొనసాగుతాయి. గతరాత్రి వరకు డామ్మాలో అరబ్ అగ్ర రాజ్యత్రయ నాయకులు చర్చలు జరిపి రియాదుకుబయలు దేరివచ్చారు.

ఈ చర్చల అనంతరం ముగ్గురు ఒక సంయుక్త ప్రకటన చేస్తారట.

మరట్వాడా ఆరోగ్యం

ప్రభుత్వం శ్రద్ధ కనబరుస్తున్నందుకు డాక్టర్ బి.ఎస్. కులకర్ణి ప్రశంస

బొరంగాబాద్, సెప్టెం 24

విడవ అఖిలభారత వైద్య మహాసభ ఆహ్వానసంఘచైర్మన్ డాక్టర్ బి.ఎస్. కులకర్ణి తన స్వాగతోపన్యాసంలో మరట్వాడాలో విశ్వవిద్యాలయ స్థాపనప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందుకు తమ సంతోషాన్ని తెలియచ్చారు. మరట్వాడాలో వైద్యకళాశాల స్థాపించాలని ఇన్నాళ్ళనుండి గల కోర్కె వాస్తవ రూపాన్ని ధరించినందుకు వీరు హర్షాన్ని ప్రకటించారు.

మరట్వాడాలో ప్రజలకు వివిధ స్కీములద్వారా వైద్య సౌకర్యాలను కలిగిస్తున్నందుకు వైద్య మంత్రి మెహందినవాజ్ జంగ్‌ను ఇతర అధికారులను అభినందించారు. గ్రామీణ ఆరోగ్యంపట్ల ఎక్కువ శ్రద్ధను కనబరుస్తూ వైద్య ఆరోగ్య యూనిట్ల ఏర్పరుస్తున్నందుకు రాష్ట్రవైద్యుల బృందం ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

ఆసిఫాబాద్‌కు బస్‌సర్వీసు

పౌరుల అభ్యర్థన

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24

ఆసిఫాబాద్ ప్రాంతంలో బస్సులను నడిపించాలని కోరుతూ ఆసిఫాబాద్ పౌరులతరఫున ప్రముఖులు కొందరు ట్రాన్స్‌పోర్టు మంత్రికి, ఆర్. టి. డి. సూపరింటెండెంట్‌కు అభ్యర్థనలు పంపుకున్నారు.

ఆసిఫాబాద్ నుండి రైలుస్టేషనుకు ఎటువంటి బస్సు సౌకర్యాలు లేవు. ఆసిఫాబాద్ రోడ్ స్టేషన్‌లో రాత్రి జనతా ఎక్స్‌ప్రెస్‌కుదిగిన ప్రయాణీకులుంటే వారుఎట్టిఆటంకాదవ లేకుండా అక్కడే ఎంతోసేపు వేచిఉండాల్సి వస్తున్నది.

ఈ ప్రాంతంలో బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తే ఆర్. టి. డి. కి తగినంత ఆదాయం కూడా లభించగలదని అభ్యర్థనలో పేర్కొనబడింది.

తెరచిపెట్టిన పుస్తకం

కాశ్మీర్‌ను గురించి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 24

"కాశ్మీర్ తెరచిపెట్టి ఉంచిన ఒక పుస్తకం వంటిది- ఆర్థికంగా, రాజకీయంగా కాశ్మీర్ అభివృద్ధిని అందులో విదాపరికమూలేకుండా కనుగొనగలరు" అని జమ్మూకాశ్మీర్ జాతీయమహాసభ ప్రధానకార్యదర్శి బక్షీ అబ్దుల్ రషీద్ యిక్కడ అన్నారు.

కాశ్మీర్ పర్యటన నిమిత్తం యీ అన్నలిస్టులు ప్రయాణంకోసం ఇక్కడికి వచ్చారు.

వీరికి జమ్మూపాకిస్తాన్‌లోని మొఘుల్ గార్డెన్స్‌లో ఆయన విందుచేశారు.

గత మూడేళ్ళుగా కాశ్మీర్ ప్రభుత్వం కావించిన కృషివల్ల కాశ్మీర్ స్వరూపమే మారిందనబక్షీ అన్నాడు.

కాశ్మీరీయులు తాము భారత దేశ ప్రజలమేనని భావిస్తున్నారు- భారతీయులుకూడా కాశ్మీర్ భారతాంతర్భాగమని భావించాలని ఆయన అన్నారు.

విదేశాల లంచం తింటున్న పత్రికలు

మళ్ళీ ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెం 24

ఇండియాలోని రాజకీయ జీవితాన్ని అస్తవ్యస్తం చేయడానికి ప్రయత్నిస్తున్న కొందరు విదేశీ ఏజంట్లు ఉన్నారనీ ఇండియాలోకొన్ని పత్రికలకు విదేశాలనుండి లంచం లభిస్తున్నదనీ ప్రధాని నెహ్రూ నిన్న కూడా బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

రెండేళ్లక్రితం ప్రభుత్వం కొన్ని పత్రికలను హెచ్చరిస్తూ బాటిపట్ల అనుమానం ఏర్పడుతున్నదనీ జాగ్రత్తగా మెలగవలసిందనీ ఆ పత్రికలకు తెలిపింది. ఈ పత్రికల్లో కొన్నింటికి విదేశాలనుండి ఆర్థికసహాయం అందుతున్నట్లు ప్రభుత్వానికి స్పష్టంగా తెలుసు అని ప్రధాని నెహ్రూ నిన్న మళ్ళీ ప్రస్తావించినప్పుడు తెలిపారు.

ఈపత్రికలకువిదేశాలనుండిడబ్బు, అనేక తరహాలుగా ముట్టజెప్పబడుతున్నదట. (ఉదాహరణకు పత్రికలో యిచ్చే అడ్వర్టైజ్‌మెంటు ధర ఇబ్బడిగా ఇవ్వడం జరుగుతుందనుకోండి. అలాగే ఏదో ముద్రించుకొని దానికయ్యే ఖర్చులకు గాను రెండు మూడు రెట్ల ధనం యిస్తుంటారు అని ప్రధాని అన్నారు.

విదేశాలనుండి శాస్త్ర గ్రంథాలు కూడా ఇండియాకు వస్తున్నాయి. కొన్ని సందర్భాలకవి ఉచితంగా యివ్వడమో లేదా నామమాత్రమైన ధరకు అమ్మడమో సంభవిస్తున్నదనీ యీ విధంగానే కొన్ని పత్రికలకు సంస్థలకు విదేశాలనుండి ధనం ముట్టుతున్నదని ప్రధాని తెలిపారు.

ప్రభుత్వం యీ వ్యవహారంపై కనిపెడుతూనే ఉంది. ఈ రకంగా విదేశాలనుండి యిక్కడి వ్యవస్థలకు రావడాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకొంటూన్నది. ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో యిటువంటిడబ్బు విదేశాలనుండి రావడం ప్రమాదకరం కూడా అని నెహ్రూ అన్నారు.

ఎఫ్. ఏ. ఓ

శ్రీ సేన్ వివరణ

కలకత్తా, సెప్టెంబర్ 24

సభ్యదేశాలమధ్య పరస్పరసాన్నిహిత్యము, పరస్పరాభివృద్ధి అత్యవసరమైన విషయాలని ఆహార వ్యవసాయసంస్థ సూతనాధిపతి శ్రీ బినయ రంజనసేన్ అన్నారు. లోకియోపకుతూ శ్రీ సేన్ నిన్న యిక్కడికి వచ్చారు. ఎఫ్. ఏ. ఓ లక్ష్యాలను అమలుపరచడంలో సభ్యరాజ్యాలు తప్పక కృషి చేసి విజయవంతంకావాలని ఆయన ఆశించారు.

ఆయా రాజ్యాలకు ఎఫ్. ఏ. ఓ ద్వారా సాంకేతిక సహాయం లభిస్తుంది. ఆ యా అభివృద్ధి కార్యక్రమాలనిమిత్తం ధనంఆదేశాలజాతీయ ప్రభుత్వాలే సమకూర్చుకోవాలి అని ఆయన అన్నారు.

ఎఫ్. ఏ. ఓ. లో చైనాను చేర్చుకుంటారా అన్నప్రశ్న కాయవచైనా నుండి అటువంటి అభ్యర్థన ఏమీరాలేదని శ్రీసేన్ అన్నారు. ఏదేశమైనా పరే మూడింట రెండు వంతుల సభ్యరాజ్యాల ఓట్లను పొందగలిగితే ఎఫ్. ఏ. ఓ. సభ్యత్వానికి అర్హత పొందగలదని ఆయనపేర్కొన్నారు.

రోంలో అక్టోబరు పిలుపుకు శ్రీ సేన్ కొత్త పదవిని స్వీకరిస్తారు.

టిబెట్ పై చైనా నేపాల్‌ల ఒప్పందం

ఆరునెలల్లోగా టిబెట్‌నుండి నేపాల్ రక్షణదళాలఉపసంహరణ

ఖాట్మండు, సెప్టెంబరు 24

ఈ నెలఇరవైయవతేదీన టిబెట్‌పై చైనా నేపాల్ ప్రభుత్వాలు చేసుకొన్న ఒప్పందం నేడు పబ్లిడి చేయబడినది. ఈ ఒప్పందాన్ని అనుసరించి నేపాల్ ప్రభుత్వం ఆరు నెలలలోగా టిబెట్‌లోగల తన సైనిక దళాలు ఉపసంహరించుకొనవలెను. టిబెట్‌లో ప్రయాణం చేసే నేపాల్ వ్యాపారస్తుల బృందములకు ఈసైనిక దళాలు రక్షణగాఉండి తోడ్పడుటకై ప్రధానంగా ఉద్దేశింపబడినది.

ప్రస్తుత ఒప్పందాన్ని అనుసరించి కమ్యూనిస్టు చైనా కాట్మండులోను నేపాల్ లాసాలోను కాన్సులేట్ జనరల్ కార్యాలయాల ఏర్పరచుకొంటాయి. ఈ రెండు ప్రభుత్వాలు టిబెట్ నేపాల్‌లలోని ప్రధాన నగరాలలో పెక్కు వాణిజ్య కార్యాలయాలను తెరవగలవు. వీరికి దౌత్య సౌకర్యాలు ఉండగలవు. టిబెట్ రాజధాని లాసా నేపాల్ రాజధాని కాట్మండుల మధ్య రేడియో టెలిగ్రాఫిక్‌లింక్ ఏర్పరచబడుతుంది. ఈ ఒప్పందం 1855 ఒప్పందస్థానంలో చేసుకొన బడినది. ఆపూర్వ ఒప్పందాన్ని అనుసరించి టిబెట్ నేపాల్‌కు ఏటా రు 10 లక్షలు చెల్లించవలసిఉండేది.

లేఖావళి

రైలుమార్గాలు

ఆర్యా!

నవంబరు ఒకటవ తేదీనుండి హైద్రాబాదు ఆంధ్రరాష్ట్రములు రూపొందనున్నవి- కొత్తరాష్ట్రము యేర్పడిన తర్వాత రెండు ప్రాంతాలను కలుపుతూ కొత్త రైలుమార్గాలు వేసిన ఎడల ప్రజలమధ్య సన్నిహిత సంబంధము యెక్కువ కాగలదు. మనకు ప్రస్తుతము ఉత్తర హిందూస్థానమును హైద్రాబాదు రాష్ట్రమును ఆంధ్రరాష్ట్రమునుకలుపుతూ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్సులు నడుచుచున్నవి- కాని ప్రత్యేకముగాఆంధ్ర-హైద్రాబాదులను కలుపుతూయేరైలుమార్గములుంనలేవు- పూర్వము అనగా రెండు సంవత్సరముల క్రితము రాయచూరునుండి విశాఖపట్నమువరకు వాడికోచ్ యనెడిబండి నడుచుచుండెడిది- అప్పట్లో అది ప్రజలకు చాలలాభసాటిగా నుండెడిది- కానిఎందువలననో యది యిప్పుడు నడవటములేదు. ఈమధ్య పత్రికలలో హైద్రాబాదు వాల్తేరుల మధ్య ఎక్స్‌ప్రెస్ బండ్లు నడుపబడగలవని ప్రకటింపబడినది. చాల సంతోషమే- కాని ఎక్స్‌ప్రెస్ బండ్లు చాల స్టేషనులయందు ఆగవు- గనుక పైనా పాసింజరుబండ్లు నడుచుట చాల లాభదాయకము- అందువలన హైద్రాబాదునుండి విశాఖపట్నము వరకును మరియు హైద్రాబాదునుండి మద్రాసువరకును కనీసము నారానరి పాసింజరుబండ్ల నాళ్ళొక్కటియైనను నడిపిన ప్రజలు చాల సుఖపడగలరు- మరియు హైద్రాబాదు రాష్ట్రములో నడిచే రైళ్ళు యితర చోట్లకన్న చాల తక్కువగనున్నవి- కాని హైద్రాబాదు రాష్ట్రములో ముఖ్యముగా భూదేవిపేట, బలార్షా రైల్వేలైనులో అదనపు రైళ్ళను వేయవలసియున్నది- ఇంకో విషయమేమంటే హైద్రాబాదు రాష్ట్రంలో చాల ప్రాంతాలయందు రైల్వే మార్గాలులేవు- కావున క్రొత్తమార్గాలను నిర్మించుటయేగాక ఆమార్గాలు హైద్రాబాద్ ఆంధ్రరాష్ట్రాలను కలిపేటట్లుండాలి- ఈ విధముగా క్రొత్తమార్గాలను ప్రయాణ సౌకర్యాలను పెంపొందింపచేసినట్లయితే అవతరించబోయే ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందగలదని యాశిస్తున్నాను.

ఇట్లు
ఎస్. వేర్రాజు

విద్యకొఱత

ఆర్యా!

భారత దేశము సర్వశక్తులకు స్వవిధములైన విజ్ఞానమునకు నిలయస్థానము జాగ్రమించినదని ప్రపంచమునకు తేటతెల్లమై.

దానికి కారణమే

సోషలిస్టుల అక్రమ చర్యలు

హుజూరాబాద్, సెప్టెం 21

హుజూరాబాద్ తాలూకాలో సోషలిస్టు పార్టీ గుండగిరీలు బయిలుదేరిపోవుచున్నవని ఈతాలూకా కాంగ్రెసుకమిటీ ఆఫీసు సెక్రెటరీ ఈవిధంగా తెలుపుచున్నాడు.

గొడిశాల గ్రామములో కంగి ధర్మారెడ్డి తాలూకా సోషలిస్టు అధ్యక్షులు గారు అతనితండ్రియైన కంది రాంరెడ్డిగారిని తల బ్రద్దలుగా పగుల గొట్టినారు. గ్రామములోని తనకక్షి అభిమానుల దరువాణలను దగులగొట్టినారు. వీరికి చాలామంది భయపడి రెండుమూడురోజులపరకు గ్రామము వదిలి వెళ్ళిపోయినారు.

కేశవపట్నము గ్రామములో కాంగ్రెసు సానుభూతిపరులయిన బీదహరిజనులు దున్నుకొను భూమిపై సోషలిస్టుపార్టీలో చేరిన హరిజనులను ఊసికొల్పి దున్నించి పైరు వట్టుచేసినారు. ఈవిధ గ్రామ సోషలిస్టుపార్టీ పంచాయతీబోర్డు మెంబర్ల అధ్వర్యమున జరిగినది. దానికి తాలూకా సోషలిస్టులు అండగావున్నారు.

కాకిరాల సోషలిస్టు పార్టీలోని కొందరు పంచాయతీబోర్డు మెంబర్లు ఒక బీద గాండ్లఆతని మోటబార్లను పార్టీ చందా ఇవ్వనందున బలవంతాన పూడ్చినారు. దానివలన అతనిపైరు నష్టమయినది.

శ్రీ పోల్సాని నరసింగరావు తాలూకా సోషలిస్టుపార్టీ కార్యదర్శిగారి గ్రామమయిన వల్లభాపురములో సోషలిస్టుపార్టీ మెంబర్లు అయిన హరిజనులు అదేగ్రామము బీద తెనుగువాండ్లఅయిన సూరము దుర్గయ్య మొదలగువాండ్ల భూమి, రక్షిత తాలుచారీ సర్టిఫికెటు దొరికిన దానిపై బలాత్కారం చేయించినారు. దానిలో శ్రీయుత తాలూకా తహసీల్దారుగారు న్యాయమయిన పరిష్కారము చేసినందుకు వారిపై లేనిపోని నిందలు మోపినారు.

ఇప్పుడు నర్సింగాపురంలో తన పార్టీవ్యక్తులకు పికము దున్నుకొనుటకు తేలనందున, కుంటకూడా పూడ్చివేయించి దున్నించినారు. పైనుండి కుంటలోనికి నీళ్ళువచ్చే కాల్వను ద్రొంగతనాన పూడ్చింది గ్రామము గూడూరి కాయిరెడ్డి పెద్దకొడుకును చందాఇవ్వనందున ఒంటరిగా గూడి కొట్టినారు. తాలూకా సోషలిస్టు పార్టీవారలు కొట్టినవారిని దాచినారు

దామెర గ్రామంలో కూనపెల్లి కనకయ్యను, కూనపెల్లి రాములును తల పగులగొట్టి దరేషా చేసినారు. ఆగ్రామంలోని సోషలిస్టులనుచెప్పుకొనేవ్యక్తులు కేశవపట్నముగ్రామములో పాఠశాలభవనము గురించి ప్రజలవద్దనుండి కొన్నివందల రూపాయలు వసూలుచేసి తాలూకా సోషలిస్టు కార్యకర్తయైన చెన్నరాములువ, పంచాయతీబోర్డు అధ్యక్షుడు అయిన అగయ్య చెరినగము కాజేసినందుకు కేశవపట్నం ప్రజలు తాలూకా సోషలిస్టు కార్యదర్శిగారైన శ్రీ పి. నర్సింగరావుగారిపైన నొత్తిడి తేగా అట్టికొత్తిడికి తాళలేక మీరు ఎవరికి ఇచ్చినారో వారినే అడుగవలసినదని జవాబుఇచ్చినారు.

సంయుక్త మహారాష్ట్ర సమితి

ఎన్నికలలో పోటీచేయు నిర్ణయం

పూనా, సెప్టెం 24

అఖిలపక్ష సంయుక్త మహారాష్ట్రసమితి కార్యవర్గం నేడిక్కడ సమావేశమై కనీస కార్యక్రమంపై వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణయించినది.

ప్రతిపక్షాల బిక్యసంఘటన ఐన ఈసమితి కాంగ్రెసేతర పక్షాలన్నిట అభ్యర్థుల్ని నమితిపరున నామినేట్ చేస్తుంది. బొంబాయినగరం రాజధానిగా ఏకభాషా మహారాష్ట్రం ఏర్పడాలనేది సమితి ఆశయం. దీనికయి ప్రజాభిప్రాయాన్ని చూరగొనడానికి సెప్టెంబర్ 29,30 లలో బొంబాయి సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు సమావేశం జరుగుతుంది.

మహాగుజరాత్ ఉద్యమం

నవసారి, సెప్టెం 23. మహాగుజరాత్ ఉద్యమాన్ని విస్తృతపరచవలసిందిగా పార్లమెంటులోనికమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ గుజరాత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళలో కాంగ్రెస్

ఎన్నికలలో ఓడింపబడుతుందట

బొంబాయి, సెప్టెంబర్ 24

కేరళలో యీమాసము ఎన్నికలందు కాంగ్రెస్ ఓడింపబడడం తథ్యమని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీసభ్యుడు శ్రీ ఎం-ఎన్- గోవిందనాయర్ (ఎం-పి) నిన్న ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

కేరళ కాంగ్రెస్ నాయకులపట్ల ప్రజలకు విశ్వాసంలేదనీ, కాంగ్రెసుకు ఒక నిర్దిష్ట కార్యక్రమంలేదని, కులతత్వం కాంగ్రెస్‌లో పెరిగిపోయిందనీ యీ కారణాలవల్ల కాంగ్రెస్ కేరళలో ఓడిపోతుందనీ శ్రీనాయర్ అన్నాడు- స్థానికంగా పి-ఎస్-పి-లో చేరులు కలుపడానికి కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తున్నదనికూడా ఆతడన్నాడు.

అక్టోబర్ 6 నుండి నమ్మె

మజ్దూర్ సంఘ చర్యాసమితి నిర్ణయం

హైద్రాబాద్, సెప్టెం 24

రాష్ట్రకుజ్దూర్ సంఘచర్యాసమితి హైద్రాబాద్ మునిసిపల్ మజ్దూర్ సభకు చెందిన గందయ్య అధ్యక్షతన సమావేశమై తొలగింపబడిన ఆర్-టి-డి- ఉద్యోగులకు న్యాయాన్ని కలుగచేయుటకై పి-ఎస్-పి- నాయకుడు శ్రీ వెంకటేశం ఎం-ఎల్-ఎ- సాగిస్తున్న నిరశనదీక్షకు తమ సానుభూతిని తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించినది. ఈ తీర్మానంలో తొలగింపబడిన ఆర్-టి-డి- కండక్టర్లు మరియు డ్రైవర్ల కేసుల ప్రభుత్వం సానుభూతి పూర్వకంగా న్యాయసమ్మతంగా పరిష్కరించాలని ఎట్టి శాస్త్రీక విధానాన్ని అనుసరించబడుతుందని అన్నారు. ఈ దత్యానమితి సమావేశానికి శ్రీయుతులు మహాదేవ సింగ్ మహబూబ్ ఖాన్, గోవిందాచారి గోవిందసింగ్ అన్వర్ బేగ్ హాజరయినారు.

అన్ని పరిస్థితులను విచారించిన తర్వాత వాయిదా వేయబడినసమ్మె అక్టోబర్ 6వ తేదీనుండి ప్రారంభించాలనినిర్ణయించినది.

మున్సిఫ్ మెజిస్ట్రేట్ల ఆలాట్‌మెంటు

హైద్రాబాద్, సెప్టెం 24

హైద్రాబాద్ రాష్ట్రంలోని మూడు భాషాప్రాంతాలకుమున్సిఫ్ మెజిస్ట్రేట్లు ఈదిగువవిధంగా పంచబడినారు. ఆంధ్ర 31 బొంబాయి 16 కర్నాటక 14.

కొత్త తపాలా బిళ్లలు

1857 ఉద్యమ శతాబ్ద్యుత్సవ సందర్భంగా

అలహాబాద్, సెప్టెం 24

వచ్చే యేడాది దేశ వ్యాప్తంగా జరుప తలపెట్టిన భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామశతాబ్ద్యుత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కొత్త తపాలా బిళ్ళలను ప్రచురించదలుస్తున్నది. ఇందుకుగాను సమూనాలు నిర్ధారించడానికి ఉద్యోగులు ప్రయత్నిస్తున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ స్టాంపు ఆఫీసర్ శ్రీ టి. ఆర్. మెహతా అలాహాబాద్ మున్సిపల్ మ్యూజియంలోని పురా వస్తువులను సందర్శించారు. ఇక్కడ ఝాన్సీరాణి లక్ష్మీబాయి చిత్రాన్ని ఆయన శ్రద్ధగా పరికించారు.

షోలాపూర్‌లో హడ్తాళ్

కరాచీ ప్రదర్శనలకునిరసన

షోలాపూర్, సెప్టెం 24

కరాచీలో భారతదేశానికి ప్రతికూలంగా 'మత పక్షాల' ఆంధ్ర ప్రచురణనుగూర్చి జరిగిన ప్రదర్శనలను నిరసిస్తూ షోలాపూర్‌లో నిన్న పూర్తి హడ్తాళ్ జరిగింది.

అనేకచోట్ల నుండి సల్లజిండా ప్రదర్శనలు జరిగింపులు జరిగాయి. తింక్‌చౌక్, ఇస్లామీచౌక్, అజాద్ చౌక్‌లల్లో జరిగింపు దాడుల సంఘర్షణలు జరిపారు.

నగరంలో మిల్లులన్నీ మూసివేయబడ్డాయి.

రాజధానిగా హైద్రాబాద్

జ్యౌతిషిక ముహూర్త పరిశీలన

నవంబరు 1వ తేదీన హైదరాబాద్ పట్టణమును ఆంధ్ర ప్రదేశమునకు, శాశ్వత ముఖ్యపట్టణముగా స్వీకరించనున్నారు. ఈ స్వీకరణ మహోత్సవము ఆవర్వదినమున, ముహూర్త మర్యాదల ననుసరించి ఎక్కడు జరిగిన సర్వతోముఖాభివృద్ధికి సుఖసంపదలకు శాశ్వత సిద్ధికి కారణము కాగలదో జ్యోతిశ్శాస్త్ర ముఖమున విన్నవించు కొనుచున్నాను.

నాగార్జున సాగరము కంటె స్థానము మంచి ముహూర్తమున జరిపి నందునవే అదిదినదిన ప్రవర్ధమానగుచున్నది. కావున హైదరాబాదునుశాశ్వత ముఖ్య పట్టణముగా గ్రహించు సుముహూర్తముకూడుటం చిదిగా నుండవలయు నని శాస్త్రదృష్టిలో ఆలోచించి చెప్పుచున్నాను.

1-11-1956 తేదీ దుర్ముఖ నామ సంవత్సర ఆశ్వయుజ బహుళ 14వరు వారం చిత్తానక్షత్రమై యున్నది. బహుళ చతుర్దశిని దేశ వ్యవహార దృష్టిలో పరిత్యజింపలేక పోయినను గ్రహబలము, నక్షత్రము గొప్పగా గుణము గలవగుటచే గ్రహించినను ప్రమాదము లేదు.

ఆరోజున ధనుర్లగ్నము అనగా ఉదయం 9-30 గంటలనుండి 11-15 గంటలలోగా హైద్రాబాద్ శాశ్వత ముఖ్య పట్టణముగా స్వీకరణ దృష్ట్యా రాజ్యాంగ తంత్రము ననుసరించి, ముఖ్యముగా ప్రథమమున ఆదరింపదగిన కార్యమును ఆచరింప వలయునని నామనవి. నిర్ణీత కాలమునకు పూర్వాపర కాలములందు ఆదరించిన గుణహీనత్వ మగుననినూడ తెలియవలెను.

అదియుగాక ప్రతికార్యారంభమును పగటి కాలమున మధ్యాహ్న కాలముపరకే అనగా రమారమి 12 గంటల కాలముపరకే జరుపుట ఉత్తమ విధానమై యున్నది.

పూర్వోక్త ముహూర్తము నవగ్రహబలము గలిగి యున్నది. సమాన సామ్యగ్రహములైన గురు, శుక్ర, చంద్రులు దశమ స్థానము దుండుట ప్రత్యేక యోగ విశేషము అందువలన రాజ్యతంత్రము లన్నియు భేద దృష్టిలేక ఏకదృష్టితో పరస్పర సంపూర్ణ విశ్వాసముతో కొనసాగగలవు. రవి, బుధులు ఏకాదశ స్థానమందుండుట వలన ప్రజకు మించిన ఆదాయము గలుగు చుండును. మూడవ యింట కుజుడు ఆరవయింట కేతువు తొమ్మిదవ లగ్నమగుట మొదలగు యోగములు ఆంధ్ర ప్రదేశమునకు ఇప్పటి వరకుగల లోటుపాటులను పూరిచేసి పుష్టిని కలుగ చేయును. ద్వాదశ స్థానమందలి శని రాహువులలో రాహువు వక్రగమనము గలవాడగుటచే ముహూర్త భంగకరుడు కాలేడు. శని ఋజుగతిలో నుండుటచే కార్యాటంకములు, ప్రజల ద్వేషములు జరించినను ఇతర గ్రహసంపత్తిచే ముఖ్య కార్యము భరింపలేక తొలగిపోవును.

ముహూర్త మర్యాదల ననుసరించి ఇంతటి సుగుణ సంపత్తి గలిగిన సుముహూర్తము లభ్యమగుట అదృష్టమనక తప్పదు ఆంధ్ర ప్రదేశముయొక్క అదృష్టవశమున పాలక వర్గమునకు ఈ రోజున గ్రహసంచారములో సంకల్పము గలిగినది. దానిలో ముహూర్త కాలమును పాటించినపుడే అటి అదృష్టము ప్రత్యక్షానుభవ యోగ్యమగునని తెలియక తప్పదు-

కావున దయతో పై ముహూర్త కాలమును అనగా (1-11-1956) తేదీ ఉదయం 9-30 గంటలనుండి 11-15 గంటల వరకు పాటించి గ్రహబలమునకు ఆంధ్ర ప్రదేశమును గురిచేసిన పర్వతోముఖ శాశ్వత యశస్సంపదలతో ఆంధ్ర ప్రదేశము విలవిల్ల గలదని నా ఆశయము ఈ దిగువన గ్రహబలమును తెలియ చేయ ముహూర్త చక్రమును గూర్చుచున్నాను.

		శ	
కు	1-11-1956 ఉదయం 9-30-11-15 గంటలు		
ల	శ-రా	గ-బు	ఉ-శు-చ

ఇట్లు

దైవజ్ఞ, పోతుకూచి వెంకటేశ్వర్లు

తెనాలి

సూయజ్ ఫైళ్ల చోరి

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 24

ప్రధాని పండిత నెహ్రూ నిన్న రామలీలా మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ విదేశాంగ శాఖలో రహస్య ఫైలు ఒకటి చోరీ జరిగినట్లు అధికార పూర్వకమైన ప్రథమ ప్రకటన చేశారు.

"కొన్ని రహస్య పత్రాలు నచోరీ చేసినందుకు నాఆఫీసులోని ఒక టైపిస్టు గ్రాఫరు అరెస్టుఅయినట్లు మీకు విదితమే ఉంటారు. ఇదిజరుగకూడని పని. విచారణ సాగుతున్నది. ఢిల్లీలో కొన్ని పత్రికలు యీ వార్తను గురించి కొన్ని నిరాధార విశేషాలను ప్రచురించాయి. టైపిస్టు గ్రాఫర్ కొన్ని కాగితాల్ని తన్కరించిన మాట వాస్తవమే. ఇకముందు అలాంటి చౌర్యాలు జరుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలు చేస్తున్నది. ఎవరో కొందరు రాయబార ప్రముఖులకు యీ దొంగతనానికి సంబంధించి ఉన్నదనడంగాని వారు ఢిల్లీనుండి పారిపోయారనడంగాని నిజం కాదు. దర్యాప్తు సాగుతున్నందున క్రమంగా నిజం బయట పడకపోదు". అని ఆయన తెలిపారు.

ఎవరో చెప్పినవి విని వాటి నే నమ్ముడం పెట్టుకోకండని శ్రీ నెహ్రూ సభలో అన్నారు.

విదేశాలకు ఇండియా సాంకేతిక సహాయం

ఆఫ్ఘనిస్థాన్‌లో రెండు వాతావరణ పరిశోధనాలయాలు

కాబూల్, సెప్టెంబరు 24

భారత ప్రభుత్వ సాంకేతిక సహాయంతో, ఆఫ్ఘనిస్థాన్‌లో రెండు వాతావరణ పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి.

కాబూల్ విమానాశ్రయంవద్దా, కాందహార్ వద్దా నెలకొల్పబడిన యీ పరిశోధనాలయాలు గత మంగళవారంనాడు పని ప్రారంభించాయి.

ఢిల్లీ సాంకేతిక వాతావరణ పరిశోధనా కేంద్ర డైరెక్టరు కాబూల్‌లో యీ పరిశోధనాలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

ఈ పరిశోధనాలయాలకు అవసరమైన సాధన సామగ్రి నంతనూ భారత వాతావరణ పరిశోధక శాఖ సరఫరా చేసింది. కొంతమంది సాంకేతిక నిపుణుల్ని కూడా పంపింది

కల్తీల ప్రపంచం!

ప్రతి వస్తువు కలుషితం చేయబడుతున్నదని డాక్టర్ పెర్గాంకర్

బొరంగాబాదు, సెప్టెం 24

పాలు అమ్మేవాళ్ళు కొద్దోగొప్పో పాలల్లో నీళ్ళు కలుపనిది అమ్మరు. నెయ్యి చెన్న అమ్మేవారు కూడా వాటిని కొంతైనా కల్తీ చేయనిదవదలరు. ఇది వారి కులాచారంగా భావిస్తుంటారు.

ఇక కంసాలులవిషయం చెప్పనే అక్కరలేదు. నగలుతరిగించినప్పుడల్లా వాటిలో రాగిని చేర్చి బంగారాన్ని తుదకు బంధలోకంక్రింద మార్చి చేయడంలోనిపుణులు. ఇవన్నీ అనవంశికమైన అలవాట్లు.

పాలు పోషకమైన ఆహారం, పిల్లలకు దీనిఅవసరం ఎంతో చాలా చెప్పనవసరంలేదు. కల్తీలేని పాలు దొరకడం ఈరోజుల్లో దుర్లభమయిపోతున్నది అని ఇక్కడ అఖిల భారత వైద్యమహాసభ అధ్యక్షోపన్యాసంలో డాక్టర్ యు. ఆర్. పెర్గాంకర్ పేర్కొన్నారు.

హైద్రాబాదు జిల్లా బోర్డుల సవరణ బిల్లు

న్యూఢిల్లీ, సెప్టె 24

1956వ సంవత్సరంలో హైదరాబాదు జిల్లాబోర్డుల (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలియజేశారు.

(ఆంధ్ర దేశమునకు రేవతి జన్మనక్షత్రం. 1-11-56 గురువారము చిత్తనక్షత్రము కావున సాధన తారయైనది కాని ఆదినము ఉదయం గం॥ 9-18 లకు ధనుర్లగ్నము ప్రారంభమై గం 11-25 వరకు ఉండును. వార దుర్ముహూర్తము గం 9-56నుండి ప్రారంభమగును. ఇది సుముహూర్తమా దుర్ముహూర్తమా? గో॥ పం॥ పం॥)

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

బుధవారం, సెప్టెంబరు 26

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-01 (తె-వా), 7-15 కార్యక్రమ వివరణఎస్. రామకృష్ణఅయ్యర్ 7-45 (క-వా), 8-00 (ఆం-వా), 8-15 (హిం-వా), 8-30 విలాయత్ హుసేన్ ఖాన్: ఖయాల్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఘజల్, కవాలి 12-50 (మ-వా), 1-00 నలామ్, మర్జియా 1-15 సోహ్, మర్జియా 1-30 గేయ సంచయము (రి), 1-50 (తె-వా), 2-00 ప్రసార సమాప్తి.

3-45 ఆంగ్లంలో పాఠశాల కార్యక్రమం 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 ఎ. మీనాక్షీ దేవి 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీత పాఠం 6-00 కన్నడ కార్యక్రమము 6-30 గ్రామసీమ విషయాల నాటిక రచన: "మంజుశ్రీ" వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము 7-00(తె-వా), 7-15 గ్రామసీమ గీతా పఠనము వ్యాఖ్యా సహితము 7-30 వేద పఠనము: యజుర్వేదం వ్యాఖ్యాసహితము (హిందీ) 7-55 గీత మంజరి (రి), 8-00 శరణాగతి నాటిక (ముద్రాస్‌నుండి రిలే) 8-00 జాతీయ కార్యక్రమం. ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీనుండిరిలే) 8-50 ఎ. మీనాక్షీదేవి: గీతావళి 9-00 ఆం-వా, 9-15 (ఉ-వా), 9-30 ఎస్. రామకృష్ణఅయ్యర్ 10-00 అహ్మద్ అలీఖాన్: నజోద్ అహ్మద్ జాఫరీఖ్వా, తబ్లా 11-00 ప్రసార సమాప్తి.

సంక్షేమ విస్తరణ పథకాలు

క్రొత్తగా 27 మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెం 24

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ 1956 ఏప్రిల్ ఒకటవతేదీనుంచి 27 సంక్షేమ విస్తరణ పథకాలను మంజూరుచేసింది. వాటితో కలిపి ప్రస్తుతం దేశంలో అమలులో వున్న సంక్షేమ విస్తరణ పథకాలసంఖ్య 321 అయింది.

క్రొత్తగా మంజూరైన 27 పథకాలలోనూ ఆంధ్రలో నాలుగు, మీరుటులో 4, మద్రాసులో 5, తిరువాన్కూరు- కొచ్చిలో ఆరు, మైసూరులో 2, పెప్సూలో 2, బొంబాయి, భోపాలు, ఢిల్లీ, మధ్యప్రదేశులలో ఒక్కొక్కటి నెలకొల్పబడతాయి,

ఒక్కొక్క పథకం క్రింద 25 గ్రామాలు, సుమారు 20 వేల ప్రజలు వుంటారు.

ద్విభాషా రాష్ట్రానికి నానాంతకం లేదు

శ్రీ ఎ. కె. గోపాలన్ స్పష్టీకరణ

సూరత్, సెప్టెం 24

ద్విభాషా బొంబాయి రాష్ట్రి ప్రతిపాదనకు తాను అంగీకరించారన్న దుష్ప్రచారాన్ని కమ్యూనిస్టు నాయకుడు, లోకసభ సభ్యుడగు శ్రీ ఎ- కె గోపాలన్ నేడు లోకసభలో ఖండించాడు.

శ్రీగోపాలన్ ఒక పత్రికాప్రకటన చేస్తూ ఇటీవల కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ద్విభాషా రాష్ట్రి నిర్మాణానికి అనుకూలంగా పేర్కొనిన పంతకాలలో శ్రీగోపాలన్ సంతకంకూడ ఉందని అపవాదు ఉండుటవల్ల దానిని తొలగించడానికై పై ప్రకటన చేశారు.

ప్రకటన

మున్సిఫ్‌కోర్టు సుల్తాన్‌ఆబాద్ జిల్లా కరీంనగరం.

శ్రీ యం. జాఫరు జిష్టి బి. యస్. సి. ఎల్. ఎల్. బి. న్యాయాధిపతి. తేది. 15-9-1956.

కేసు నెం 1/3/56.

గ్యాదంగి వెంకట రాజం. D.H. వర్సను
వేముల రాజలింగం వగైరా J.D } దావ తామీలు డిక్రీ.

వేముల రాజలింగం స వేముల లస్మయ్య తండ్రి ముల్లయ్య కులం పద్మశాలి వయస్సు 40,35 వృత్తి ..... గ్రామము సుల్తాన్‌పురం తాలూకా సుల్తాన్‌ఆబాద్ జిల్లా కరీంనగరం.

ఇందుమూలకముగా తెలియపరచడం విషయగా గ్యాదంగి వెంకటరాజం డిక్రీ తామీలు కొరకు కేసు నెం. 45/1/52 విషయంలో మీ వ్యతిరిక్తం అప్లికేషన్ ఈ కోర్టులో పెట్టినాడు. మీ పేర అనేక పర్యాయములు సమనులు పంపితిమి. కాని మీరు స్వగ్రామంలో లేనందున సమనులు తిరిగి వచ్చినవి.

కావున మీరు తేది 22-10-1956 ఉదయం 10-30 గంటలకు కోర్టులో హాజరు అయ్యి వ్యాజ్యం గురించి ప్రత్యుత్తరం ఇచ్చేది వాయిదపై హాజరు కాని యెడల వ్యాజ్యం గురించి తీర్పు చేయబడును.

ఈ పత్రిక తేది 15-9 1956 నా సంతకము మరియు కోర్టు ముద్రికతో నహా పంపబడినది.

6వ సంయుక్త వారము

ఈ చిత్రమును చూచిన వాళ్ళు మళ్ళీ "చూడాలని వుంది" అంటారు. ఇంకా చూడనివాళ్ళు త్వరగా "చూడాలని వుంది" అంటారు. చూస్తే మళ్ళీ చూడండి! చూడకపోతే నేడే చూడండి.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

సాగర్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥
రాజరాజేశ్వరి వరంగల్.
Cima. నవయుగ రిలీజ్.

ప్రజల కోరికపై 2వ వారమును పొడిగింపబడినది.
మంగళ, బుధ గురువారములు
తగ్గింపు రేట్లలో సా॥ 2-30 గం. ప్రత్యేక మ్యాటినీలు
విజయ ప్రొడక్షన్స్ వారి.

మిస్సమ్మ [తెలుగు]

తా॥ సావిత్రి, జమున, యస్. టి. రామారావు, రేలంగి.

అశోక్ టాకీస్ హైద్రాబాద్
Trupix

10 వ సంయుక్త వారము.

గురుదత్ వారి 'సి- ఐ- డి'

ప్యాలెస్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

హెచ్చరిక

వ్యాపారాభివృద్ధికి గొప్ప అవకాశము

హైద్రాబాద్, సికిందరాబాద్‌ల "గ్రేడ్ & డైరక్టరీ"లో తరగతులవారీగా ప్రకటింపబడేజాబితాలలో మీ వృత్తి వ్యాపారాల గురించి చేర్చుటకై వివరాలను మా ఆఫీసుకు 30 వ సెప్టెంబరు 1956 లోగా అందజేయండి.

ఇందుకై డబ్బు చెల్లించ నక్కరలేదు

ఎక్జిమ్స్ ప్రయివేట్ లిమిటెడ్

రూమ్ నెం. 15

సెంట్రలుబ్యాంక్ బిల్డింగ్సు, హైద్రాబాద్-1.



నెప్టెంబరు 28 తేది శుక్రవారం నుండి

గొప్ప విడుదల.

నూతన పాటలు, నూతన నృత్యముతో మీ అభిమాన నటుడు వస్తున్నాడు.

భగవాన్ బ్రదర్స్

"కర్-భలా"

తా; భగవాన్, శశికళ, నసీర్ ఖాన్, ప్రాణ్, వసంతరావు, బాబురావు,

జంటనగరములలోను, రాష్ట్రమంతటను విడుదలగును.

(Trupix) కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ ద్వారా విడుదల

హైద్రాబాదుకు రాక

కవిరాజ్ పండిత్, దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప తయారు పెట్టిన వారు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 29 వ తేది

కాజ్ మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్డు, ఫోన్: 5591 సంప్రదించు వేళలు:

ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి నలభై పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి! రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణివైఢూర్యాదులు విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:

నరములబలహీనత్వము ఉబ్బసము అతిమూత్ర వ్యాధి, అతిమరుపు నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, కాన్సర్ మొలలు, బోదకాళ్ళు, మొదలగు మొండి వ్యాధులకు అమోఘ డాక్టరు. ఔషధము.

కాంబినేషనుదను ఉపయోగించండి. మ్యూజియంగా ఆరోగ్యమును పొందు మోతీచంద్ర డైట్ సెంటర్ కేంద్రము.

రాష్ట్ర ప్రభుత్వ లిటరేచరు శ్రీ పి. డి. చౌదరి, బిసిఎ బిఎల్ నాథ్, Kalpa ... y శ్రీ వి. యస్. ... డాక్టర్ ఎ. అయ్యప్పన్ (Kalpa ... Ratna.

మంచి వ్యాపారము

గుబ్బబుచ్చయ్యగారి కొంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రోడ్లు)

హైద్రాబాద్, 24-9-1956

120 పేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	51 0-0 52-0-0
సాంబర్లు	52-8-0 53-0-0
సాంబర్లు	60-0-0 63-0-0
నూకలు	39 0-0 42-0-0
వరంగల్ సాంబ	62-0-0 68-0-0
కందులు పెద్దవి	46 0-0 48-0-0
కందులుదిన్నవి	41-8-0 42-8-0
మినుములు	52 8-0 53 4-0
పెసలు	40-0-0 45-0-0
శెనగలు	39-0-0 44-8-0
శెనగపప్పు	46-0-0 52 8-0
పచ్చిశెనగలు	41-8-0 44-8-0
మిరపకాయలు	170-0-0 200-0-0
తొడ్డుమిర్చి	150-0-0 170-0-0
పసుపు	65-0-0 82-0-0
పెసర్లు	34-0-0 45-0-0
ఉల్లిగడ్డ కొత్తది	4-0-0 6-0-0
చింతపండు కొత్తది	40 0-0 60-0-0
శెట్లనువ్వులు	110-0-0 120-0-0
ఇలాయితలుపుచి॥ (సం॥ 1. 8)	55-0-0
శోధన కళక్కరి (సం॥ 8)	68-0-0
ఆముదాలు	57-0-0
పెద్దకందిపప్పు	61-0-0
చిన్నకందిపప్పు	54-0-0 58-8-0
శనగపప్పు	51-0-0 52-0-0
పెసరపప్పు	52-0 0 56 0-0
మినపపప్పు	80-0 0 82-0-0
అంకపిండి	47 0-0 46-0-0
కారాయాలు	56-4-0 67-8-0
తులపలు	25-0 0 25-8-0

12 పేర్ల సుణాము

అల్లం	4-0-0 5-0-0
యెల్లిగడ్డ	7 0-0 9-0 0
పల్లుకూరా	15-0 0
అలు. డ్డ	3-12-0

40 పేర్ల సుణాము

ఉల్లిగడ్డ పాతది	12-0-0 14-8-0
యిప్పపలుకు	45-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయుచున్నాము. గిట్టినవారు కలు పంపవచ్చును- రెప్పించుకో వచ్చును-

సూయజ్ సమస్యా పరిష్కారానికి డల్లెస్ సూచనలు

లండన్, సెప్టెం 24

సూయజ్ కాలువ సమస్య విషయములో జరుగుతున్న 18 దేశాల సమావేశంలో వాడకందాయల పథకాన్ని ప్రవేశపెడుతూ అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ పరుసగా నిన్న ముఖ్యసూత్రాలను వెల్లడించారు. అవి ఈవిధంగా వున్నాయి

1- ఈసమస్యలు శాంతియుతంగా పరిష్కరించడం ఈసంఘ ఆదర్శం. ఇప్పుడు రూపొందించబడిన పద్ధతుల ప్రకారం వినియోగదారుల సంఘాన్ని నిర్వహిస్తూఉంటే అందువలన శాంతియుత నిష్పాక్షిక పరిష్కారానికి అవకాశాలెక్కువపుతాయి.

2- కాలువ వినియోగదారుల సంఘం అనేది శాశ్వతమైనయేర్పాటుగా మాత్రమే అమలు జరపాలి. శాశ్వతమైన సంధి ఏర్పాట్లకు ఈజిప్టు ప్రభుత్వం ప్రస్తుతం యిష్టపడక పోయినప్పటికీ వాస్తవిక పరిస్థితులు ప్రాతిపదికగా ఆచరణసాధ్యమయిన పద్ధతిని, కొంతసహకారాన్ని దానినుంచి పొందడానికి కృషిజరుగుతున్నది. అటువంటి సహకారాన్ని పొందవచ్చు కూడాను.

3. ఈసంఘం ఈజిప్టునుబలవంతపెట్టడానికి ఉద్దేశించబడింది కాదు. ఈజిప్టు పట్ల శత్రుత్వం కాని, ద్వేషభావాన్ని దేనినైనా కలిగించ చేయడానికి ఉద్దేశించబడిందికూడా కాదు.

4. కాల్వద్వారా రాకపోకలు సామర్థ్యంతో, సమ్మదగినరీతిని కొనసాగించబడుతాయనీ, కాల్వ నిర్వహణ, అభివృద్ధి నవ్యంగా జరుగుతుందని హామీ నివ్వడానికి గాను 18 దేశాలచే ఇంతకు పూర్వం రూపొందించబడిన కార్యక్రమాన్ని నిరాకరించే వైఖరిని ఈజిప్టు అవలంబించడంవల్ల క్లిష్ట పరిస్థితి ఏర్పడింది. సూయజ్ కాల్వ అంతర్జాతీయ నిర్వహణకు గాను ఇంతకు పూర్వం ఒకపథకాన్ని తయారు చేసిన దేశాలలో యూరప్, ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా ఖండాల దేశాలు న్నాయనీ, వీటి సహకారానం సూయజ్ కాల్వగుండా జరిగేమొత్తం రవాణాలో సుమారు తొంభై శాతమైనా వుందనీ, ఆ పథకం "ఈజిప్టు సర్వసత్తాక ప్రతిపత్తిని శ్రద్ధాపూర్వకంగా మన్నిస్తున్నది" అనీ ఈ సందర్భంలో గుర్తు చేయబడింది.

5. సూయజ్ కాల్వ ప్రవంచ సంఘపు ధులను అన్యాక్రాంతం చేసుకున్న ఈ జిప్టు దర్యవల్ల, 1888 వ సంవత్సరపు ఒడంబడికచే సహకారాన్ని పొందిన పక్షాలకు హామీఇవ్వబడిన హక్కులకు ముప్పు వాటిల్లింది.

ఆగస్టునెలలో అంటువ్యాధులు

హైద్రాబాద్, సెప్టెం 24

మశూచి:-

ఈనెలలో రాష్ట్రంలో ప్లేగు వ్యాధి పోకలేదు. నగరంలోనూ, ఈ వ్యాధిపోకే ప్రమాదంగల జిల్లా ప్రాంతాలలోను ఎలుకలను చంపేటప్పుడు, ఈవ్యాధి క్రిములను పరిహరించేపని జరిగింది.

కలరా:-

ఈనెలలో కలరా వ్యాధి 83 మందికి సంభవించినట్టు, 80 మంది మరణి చినట్టు కోరంగాబాదు, గుల్బర్గా రాయచూర్, మహబూబ్‌నగర్ జిల్లాలనుండి నివేదించబడింది. గత నెలలో ఈవ్యాధి మూడ్గురికిసోకడం ఒకరు మరణించడం సంభవించింది. వ్యాధి నిరోధకచర్యలన్నీ గైకొనబడినవి. కలరా నిరోధక టీకాలు వేయబడుతున్నవి. కాపులలో బ్లీచింగ్ పౌడరు చల్లడం ద్వారా నీటిని శుభ్రపరచే కార్యక్రమం కొనసాగుతున్నది.

మశూచి:-

రాష్ట్రంలో ఈనెలలో మశూచి 98 మందికి సోకినట్టు 10 మంది మరణి చినట్టు నివేదించబడింది. గత నెలలో ఈవ్యాధి 26 మందికిసోకడం 11 మంది మరణించడం, పోయిన సంవత్సరం ఇదేనెలలో ఈ వ్యాధి 21 మందికిసోకడం 7 మంది మరణించడం జరిగింది- రాష్ట్రమంతటా మశూచి టీకాలు మళ్ళీమళ్ళీ వేసేపని జరుగుతున్నది.

డిప్తీరియా:-

ఈనెలలో హైద్రాబాదు(దక్షిణం)జిల్లాలో గల ఫీవర్ ఆసుపత్రిలో 67 మంది డిప్తీరియా రోగులు చికిత్సకై చేర్చబడ్డారు. వీరిలో ముగ్గురు రోగులు మరణించారు.

ఎంటరిక్ జ్వరం:-

ఈనెలలో హైద్రాబాద-దక్షిణ జిల్లాలోగల ఫీవర్ ఆసుపత్రిలో 36 మంది ఎంటరిక్ జ్వర రోగులు చికిత్సకై చేర్చబడినారు. వీరిలో ఒకరోగి మరణించాడు. ఇదేనెలలో నల్గొండ ఆసుపత్రిలోకూడా ఒక ఎంటరిక్ జ్వర రోగి చేర్చబడినట్టు అధికారి నివేదించాడు.

శీతపక్షవాతం:-

ఈనెలలో పైఆసుపత్రిలో ఒక శీతపక్షవాతరోగి చికిత్సకై చేర్చబడ్డారు-

అంగారకగ్రహం నుంచి రేడియో తరంగాలు

వచ్చినట్లు శాస్త్రవేత్తల పరిశోధన

వాషింగ్టన్, సెప్టెంబర్ 24

అంగారక గ్రహాన్నుంచి వచ్చే రేడియో తరంగాలు మొట్టమొదటిసారిగా గుర్తించబడినాయని నౌకాశాఖవారు ప్రకటించారు.

నీరు గడ్డకట్టే 32 డిగ్రీల ఫారన్‌హీట్ శీతోష్ణస్థితికి కొంచెం తక్కువగా శీతోష్ణస్థితి అంగారకగ్రహంలో నడుస్తున్నట్లు ఆ గ్రహాన్నుంచి వెలువడిన రేడియోతరంగాలు సూచిస్తున్నాయని నౌకాశాఖవారన్నారు.

అంగారక గ్రహాన్నుంచి వచ్చే సూచనలు ఎంత బలహీనమైనవంటే, అవి అక్కడినుంచి వచ్చినవేనని ఖాయంగా గుర్తించడానికి 50 కిపైగా వేర్వేరు లెక్కింపులు అవసరమైనాయి. సెప్టెంబరు 9 వ తేదీతో ముగిసిన వారంలోని రెండు రాత్రులలో అంగారక గ్రహం భూమికి దగ్గరగా 34 కోట్ల 50 లక్షల మైళ్ళలోపుదూరానికి - రావడంవల్ల అగ్రహంతో సంబంధమేర్పరచుకొనడం మరింత తేలికయింది (ఆరెండు రాత్రులలోను మబ్బులు పగైరాలేమీ లేకుండా ఆకాశం నిర్మలంగా వుంది కూడాను).

"విశ్వాంతరాళ పదార్థ విజ్ఞాన శాస్త్ర పరిశీలనకై నౌకాశాఖవారు తలపెట్టిన విస్తృత కార్యక్రమంలో ఈ రేడియో ఖగోళ శాస్త్ర కృషి ఒక భాగం" అని నౌకాశాఖవారన్నారు.

చిత్తూరుజిల్లాలోని తమిళ ప్రాంతాలు

మద్రాస్ రాష్ట్రంలోచేర్చాలని ఆందోళన

మద్రాసు, సెప్టెంబర్ 24

మద్రాస్ శాసనసభముందు ప్రదర్శనలు చేసినందున నేటిఉదయం పండ్రెండు తమిళ, అరసుకజగం మరియు తమిళనాడు ఉత్తర పరిహద్దు కమిటి వాలంటీర్లు శ్రీవినాయకం ఎం.ఎల్.ఎ. ఇ. ఎస్. త్యాగరాజన్ సోదాటు పేట పంచాయతి అధ్యక్షులు అరెస్టు చేయబడినారు.

ఎర్రి కాజీలు, తమిళపతాకాన్ని ధరించిన ఈ వాలంటీర్లు చిత్తూరు జిల్లాలోని తమిళ ప్రాంతాల భవిష్యత్తును శీఘ్రచిత్తకు ఒక పరిహద్దు నిర్ణాయక కమిషనును ఏర్పాటు చేయుటకు మద్రాస్ ప్రభుత్వం దర్యల తీసుకోవాలని శాసనసభా భవనం ముందు ప్రదర్శనల జరిపారు.

చిత్తూరు జిల్లాలోని తిరుత్తని, పుట్టూరు, మొదలగు తమిళ ప్రాంతాల నుండి శాలినడకన ఈ వాలంటీర్లు మద్రాస్ కవచ్చారు. చిత్తూరు జిల్లాలోని తమిళప్రాంతాల మద్రాస్ రాష్ట్రంలో చేర్చాలని డిమాండ్ చేశారు. శాసనసభా భవనప్రాంతంలో శాంతికి భంగం కలుగకుండా ఉండుటకై పోలీసులు అవసరఏర్పాట్లు చేశారు. పోలీసు కాపలా అన్ని వైపులా ఉంచబడినది.

70 ఎకరాల భూమిదానం

హైద్రాబాద్, సెప్టెంబర్ 24

వినోబాజీ జయంతి వారసందర్భములో పాడ్‌నగర్ తాలూకాకు చెందిన కేతిరెడ్డిపల్లి కోదండరామారావు గారు డెబ్బదిఎకరాల భూమి దానం చేశారు.

హైద్రాబాద్ శాసనసభ స్పీకర్ శ్రీ కె- ఎ- వైద్య ప్రస్తుతం మద్రాసులో ఉన్నారు. అక్టోబరు 8వ రాష్ట్ర శాసనసభ తుది సమావేశం ప్రారంభం కాగలదు గనుక ఆయన 5వ తేదీన నగరానికివస్తారు.

అంతర్జాతీయ పరమాణు శక్తి సంఘం

మానవకోటి వాణి అని ప్రశంస

ఐక్యరాజ్యసమితి, సెప్టెం 24

అంతర్జాతీయ పరమాణు శక్తి సంఘాన్ని నెలకొల్పడానికి ఇక్కడ సమావేశమయిన 81 దేశాల ప్రతినిధుల సమక్షంలో అమెరికాపరమాణు శక్తి సంఘాధ్యక్షుడు శ్రీ లెవిస్ ఎల్. స్ట్రాస్ నేడు ఉపన్యసిస్తూ "మీ వాణి, ప్రపంచప్రజల హృదయాన్ని విప్పి చెప్పే వాణి, మానవకోటికే వాణి కాగలదు" అని అన్నారు.

అంతర్జాతీయ సంఘటనల చరిత్రలో ఎన్నడూజరగని ఇంతటిపెద్ద సమావేశంలో స్ట్రాస్ ఇంకా ఇలా అన్నారు: 'ఈ సంఘం నియమావళి ప్రపంచ శాంతి లన్నింటినీ నివృత్తి చేయగల తారకమంత్రంకాదు. కాని నేను విశ్వసిస్తున్న విడు లక్ష్యాలను దానితో సాధించడానికి వీలు కావచ్చు.

అంతర్జాతీయ పరమాణు శక్తి సంఘం స్థాపనవలన కలిగే ప్రయోజనాలను పేర్కొంటూ, యీ క్రింది వాణిని కూడా ఉదాహరించారాయన.

సర్వత్రా పరమాణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకొనడం శీఘ్రగతిని జరుగుతుంది.

ఆయుధాలను నిర్మించడానికి శాస్త్రమానవకోటికి ప్రయోజనకరమయిన వనులకు పరమాణు విచ్ఛేదక పదార్థాలు పెద్ద ప్రమాణంలో వినియోగించబడుతాయి.

శాస్త్రరంగంలో నూతన ప్రాతిపదికవిషయాలు తెలుసుకొనేటందుకు పరిశోధనలను జరపడానికి ప్రోత్సాహము కలుగుతుంది.

ప్రస్తుతంలో పరమాణు శక్తిని ఉత్పత్తిచేసుకొనే పదార్థాలు తక్కువగా గాని, అసలుంగాని లేని దేశాలు తమ అవసరాలకుతగినట్లు పరమాణు శక్తిని ఉత్పత్తిచేసుకోగల సౌకర్యాలు కలిగించడానికి అవకాశం లభిస్తుంది.

మానవుడు తన శరీరం గురించి: పశు, వృక్ష జాతుల గురించి ఇతోధిక జ్ఞాన సముపార్జన చెయ్యగలుగుతాడు.

ఇప్పటికంటే ఎక్కువగా ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయవచ్చు:

అనేక దేశాలలోని యువకులు, మేధా సంపన్నులు పరమాణు శక్తి రంగంలో అభివృద్ధికి రాగల ప్రోత్సాహము కలుగుతుంది.

లెవిస్ స్ట్రాస్ ఈసమావేశంలో అతిథేయ ప్రభుత్వ ప్రతినిధిగా ఇతరదేశాలప్రతినిధు లను స్వాగతంచెప్పారు. దానిలో ఆయన "మానవకోటిశాంతికాలపు ప్రయోజనాలకై పరమాణుశక్తిని వినియోగించడానికై అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలంటూ ఐక్యరాజ్యసమితిసమక్షంలో ప్రతిపాదించిన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు ముఖ్యమైన పాత్ర వహించారు" అనికూడా నొక్కివక్కాణించారు.

ప్రతినిధివర్గాలవారు నిర్వర్తించవలసిన ప్రధాన కార్యతను గుర్తుకు తెస్తూ స్ట్రాస్ యిలా అన్నారు: "ఈనాడు ప్రతి జాతిలోని ప్రజలు ప్రతి మతంలోని ప్రజలు తమ దృష్టులను ఈ సమావేశంపైపు ప్రసరిస్తున్నారు. మీ ప్రయత్నాలు సఫలీకృతం కావాలని వారు ఆశపడుతున్నారు. నిజానికి వారు అందుకై ప్రార్థనల చేస్తున్నారు. మీ చేతికి అందుబాటులో వున్న ఆ మోఘ లక్ష్య సాధనలో ఏవైనా అవాంతరాలు, చిక్కులు కలుగకుండే అటువంటివన్నీ వారి ప్రార్థనలవలన నిజంగా మటుమాయమై పోగలవు."

సమావేశం అధ్యక్షుడు, రాయబారి అయిన జె కె మునన్ (బ్రెజిల్) సభలో ఇలా అన్నారు: "12 దేశాల ప్రతినిధులు తయారు చేసిన నియమావళి ముసాయిదా, బహుశా యుద్ధానంతర కాలంలో రాజకీయ సంఘటనల ద్వారా కలిగిన అత్యంతఆశాజనక నిజయం."

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు అంతర్జాతీయ అణుశక్తి సంఘాన్ని స్థాపించాలంటూ 1953 లో చేసిన "చరిత్రాత్మక ప్రకటన"ను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయసహకారానికి నూతన సాధనంగా వుండే ఈ సంఘం వాస్తవ స్వరూపంపుంజుకొంటుంటే ఒకవంకకి కుదుర్చుకోవలసిందనీ, అందుకుమిత్రం అత్యంతసహృద్భావాన్ని చదరిచ్చడానికి సర్వప్రయత్నాలు చేయవలసిందనీ ఆయన గట్టిగా కోరారు.

గుల్బర్గా లెక్చరర్ నిర్దోషిఅనితీర్పు

బాలిక అపహరణకేసులో

సికింద్రాబాద్, సెప్టెం 24

నిర్బంధంగా వివాహంచేసుకొనే తలంపుతో గుల్బర్గా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే కుమారి విజయ అనే బాలికను అపహరించిన నేరం ఆరోపించబడిన ఆ కళాశాల లెక్చరర్ శ్రీ చంద్రశేఖరకు తాలెదుదలజేస్తూ జిల్లాసెషన్స్‌జడ్జి శ్రీ రా రా చంద్ గుప్త నేడు తీర్పు యిచ్చారు.

ఆ బాలిక అపహరించబడినట్లు చెప్పబడిన సమయానికి మైనర్ అని ప్రాసిక్యూషన్ నిరూపించలేక పోయిందని జడ్జీఅన్నారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం కుమారి విజయ చాలకరచుగా లెక్చరర్ శ్రీ కపాలెతో తనవివాహాన్ని గురించి ముచ్చటించేది- ఈవిషయాన్ని తెలుసుకొన్న ఆబాలికతల్లి ఆమెను హైదరాబాదుకు పంపించివేసింది. అయినా శ్రీ కపాలె హైదరాబాదువెళ్ళి తనతోవివాహానికి ఆమెతల్లి అంగీకరించినట్లు చెప్పి ఆమెనుతీసుకొనివచ్చి హైద్రాబాదులోఉంచాడు- ఆతరువాత అతడు గుల్బర్గావెళ్ళిపోయాడు- కాచిగూడలోనికళాశాలకు మీ క్రిని యింటు ఆబాలిక పోలీసులకుదొరికింది-

శ్రీ కొండాలక్ష్మణ్ ముద్దాయి తరపున వాదించారు.

అణువిచ్ఛేదక యంత్రం

వాషింగ్టన్, సెప్టెం 24

6,00,00,00,000 వోల్టుల అణువిచ్ఛేదకయంత్రం ఒకటిఅమెరికాలో పోర్ట్‌లాండ్‌లో విశ్వకిరణాలవత్తు, మెసాచుసెట్స్ సాంకేతిక విద్యాలయాల కోసం కొత్తగానిర్మించబడుతున్నది. ఇంతవరకు ఎన్నడూలేనంత అత్యధికవేగంతో ఈ అణువిచ్ఛేదక యంత్రంలో "గుళ్ళు" పేలగలవు.

దాదాపు కాంతివేగంతో, లేక సెకండుకు 186,324 మైళ్ళవేగంతో 236 అడుగుల వ్యాసంగల వర్తులాకారపు మార్గంలోంచి ఎలక్ట్రాన్లను ఈ నూతనయంత్రం పంపించగలదు. గరిష్టవేగంతో పోయేటప్పుడు, ఈ ఎలక్ట్రానులు మామూలుబరువుకంటె 13,000 రెట్లు ఎక్కువబరువుపుంటాయి. శక్తిద్రవ్యరాశిగా మారినందువల్ల ఇలాజరుగుతుంది- ఉపకేంద్రకాలను (సబ్‌న్యూక్లియర్ పార్టికిల్స్) ఉత్పత్తిచేయడానికి అణుకేంద్రాన్ని అందులో నిక్షిప్తమైన శక్తిఖర్చుచేసి మానవునికగల విజ్ఞానాన్ని పెంపొందించడానికిగాను ఈ యంత్రం ఉపయోగించబడుతుంది.

శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్

స్టేట్‌బ్యాంకు డైరెక్టర్‌గా అక్టోబర్ 1 న పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెం 24

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడుగా శ్రీ హెచ్-వి-ఆర్. అయ్యంగార్ అక్టోబరు 1 వ తేదీన పదవీ స్వీకారం చేస్తారు. ఆయన శనివారంనాడు బొంబాయికి బయలుదేరి వెళుతారు. వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శిగా శ్రీ అయ్యంగార్ పదవిని సంయుక్త కార్యదర్శి శ్రీ రంగనాథన్ స్వీకరించారు.

మైలుఎత్తుగలభవంతి నిర్మాణం

అమెరికా ఆర్కిటెక్టు సంకల్పం

స్పింగ్‌ఫీల్డ్, సెప్టెంబర్ 24

87 సంవత్సరాల అమెరికన్ ఆర్కిటెక్టు ఫ్రాంక్ లాయిడ్ రైట్ చికాగో వద్ద నదస్సుకు ఎదురుగా ఒకమైలు ఎత్తుకు ఎక్కు, గాజుతో ఒక మహా భవంతిని నిర్మించ సంకల్పించాడు.

ప్రస్తుతం ప్రపంచంలో మహాసౌన్నత్యమైన భవంతిగా ఉన్న న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ భవనంకంటె యిది నాల్గు రెట్లెక్కువ ఎత్తును కలిగి ఉంటుంది.

బరిస్సా మంత్రి రాజీనామా

కలకత్తా, సెప్టెం 24

బరిస్సారెవిన్యూమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠీ రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది. శ్రీ త్రిపాఠీ గత 8 సంవత్సరాలుగా రెవిన్యూమంత్రిగా ఉంటున్నారు. వ్యక్తిగత కారణాలవలన ఆయన రాజీనామా యిచ్చినట్లు భావించబడుతున్నది.

జనరల్ శ్రీ నగేశ్

గత మూడురోజులుగా ఇక్కడ ఉంటున్న భారత సర్వసేనాని జనరల్ శ్రీ నగేశ్ నేటిమధ్యాహ్నం రైలులో న్యూఢిల్లీకిబయలుదేరివెళ్ళారు

ప్రభుత్వవిప్లవ సమావేశం

శ్రీనగర్‌లో ప్రారంభం

శ్రీనగర్, సెప్టెం 24

కాశ్మీర్ పరిధాని బక్షీగులాంమహమ్మద్ నేటిఉదయం యిక్కడ ద్వితీయ అఖిలభారత ప్రభుత్వ విప్లవ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ గత ఏడేండ్లలో భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సాధించబడిన అంశాలు ఏదేశమైనా గర్వపడదగినదిగా ఉన్నవని అన్నారు- విప్లవము జారీచేయకుండా రాష్ట్రాల పునర్విభజన సమస్య పరిష్కరించబడిన పద్ధతిచూస్తే ఈ దేశం ప్రజాస్వామ్యపథంలో పురోగమిస్తున్నట్లు అవగత మౌతున్నదని ఆయనన్నారు-

విప్లవ కార్యకలాపాలు చాలా ఎక్కువగా ఉన్నవనీ, ప్రతిఏటా అట్టిసమావేశాల్ని కాశ్మీర్‌లోనే జరపాలనీ ఆయనన్నారు-

కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు- సుమారు 26 దేశాల విప్లవులు హాజరైనారు-

కొంత కాలానికి ప్రభుత్వపార్టీ విప్లవలనేగాక అన్నిపక్షాల విప్లవలనూ కూడ సమావేశ పరచాలని కాను సంకల్పిస్తున్నట్లాయనన్నారు-

రక్షణ ఉద్యోగుల సమ్మె

పూనా, సెప్టెం 24

నాలుగురోజులుగా సాగుతున్న రక్షణఉద్యోగుల సమ్మెలో నేడు మరికొంతమంది పనివారలు చేరినట్లు ఉద్యోగులప్రముఖుల ద్వారా తెలుస్తున్నది. సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది- ఇంతవరకు ఎట్టిఉద్రిక్త సంఘటనా జరగలేదు- వివిధరక్షణసంస్థలలోని సూపరింటెండెంట్లు మరియు సమాన స్థాయిలుకూడ సమ్మెలోచేరారు. నేటిఉదయంనుండి ఒకవారంరోజుల పాటు కర్ఫ్యూ 144వ సెక్షన్ విధించబడింది.

యణ సిన్హా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు- సుమారు 26 దేశపు విప్లవులు హాజరైనారు-

కొంత కాలానికి ప్రభుత్వపార్టీ విప్లవలనేగాక అన్నిపక్షాల విప్లవలనూ కూడ సమావేశ పరచాలని కాను సంకల్పిస్తున్నట్లాయనన్నారు-

అద్భుతమైన 6 వ వారము

ఆల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6-30, 9-30 గం॥

Trupix. జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని విడుదల.

సెప్టెంబరు 28 తేదీ శుక్రవారము నుండి గొప్ప విడుదల.

పూర్వపు పౌరాణిక చిత్రముల అన్నిటికన్న మిన్నయై నూతన పంథాలో తీయబడిన మహత్తర పౌరాణిక గాథ

డి. కె. ఫిలిమ్స్ సమర్పించు

"పతిత పావన్"

తా॥ సులోచన, సప్రు, లలితాపవర్, సులోచన చటర్జీ, ఉల్లాస్, బిపిన్‌గుప్త, మారుతి, జీవన్.

ఒకే పర్యాయము:

ధిల్ షాద్ హైద్రాబాద్. & చిత్రా సికింద్రాబాద్.

Cima. రషీద్ మెహతా అండ్‌కో.

ఢిల్లీ, బొంబాయి నగరములలోని సినిమాప్రేక్షకులను ఆనందపారవశ్యులజేసినచిత్రము.

28-9-56 నుండి మిమ్ములను కూడా ఆనందింపజేయును.

మోహన్ సైగల్ వారి.

"న్యూ ఢిల్లీ"

తా; వైజయంతిమాల, కిషోర్‌కుమార్, జబీన్, నజీర్ హుస్సేన్, ధుమల్ & రాధాక్రిష్ణన్.

దర్శకత్వము. సంగీతము.

మోహన్ సైగల్. శంకర్ జైకిషన్.

28-9-56 నుండి గొప్ప విడుదల.

ఒకే పర్యాయము:- రాయల్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

ఈ మాసములో విడుదల కానున్నది.

తేదీ మరియు థియేటరుకై ఎదురు చూడండి.

జోయ పిక్చర్స్

"బాలసన్యాసమ్మ కథ" [తెలుగు]

తా॥ జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, సూర్యకాంతమ్, జగ్గయ్య, బాలసరస్వతి, చలమ్, రేలంగి, గుమ్మడి, కుటుంబరావు, ఛాయాదేవి, బేబిగిరిజ, తదితరులు.

దర్శకత్వము - పి. సుబ్బారావు. సంగీతము:- రాజేశ్వరరావు.

(Cima.) పూర్ణా రిలీజ్.

Edited, Printed Published by N. Narotham Reddy M.A at the Golkonda Publications Ltd. Hyderabad